R. No. M 3152.

Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 7	శుక్రవారం - 15-2-46 - నెల్లూరు.	వెల 0-1-6.

తిరుగుబాటే తారకం

విద్యార్థులకు నెహ్రూ మంత్రోపదేశం

"తిరిగి కరువస్తే, ఆకలిమంట లకు ముడతలవలె మలమల మాడి పోవడానికి ఈసారి ప్రజలు సమ్మ తించబోరని గుర్తించవలసిందిగా నేను బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చ రించ గోరుతున్నాను. ఈరాష్ట్రంలో క్షామంవస్తే, ప్రభుత్వంపై తిరుగు బాటు చేయవలసినదిగా నేను ప్రజ లను కోరబోతున్నానని ఇప్పుడే స్పష్టపరుస్తున్నాను."

బహునాయకత్వం ప్రమాదభరితం

"విద్యార్థులెవరిని అనుసరించాలి" అనే విషయమై నిర్ణయించుకొనుటకుముందు తీవ్రముగా ఆలోచించుకొని మరీ నిర్ణయించుకోవాలి. నిర్ణయించుకున్నపిమ్మట స్థైర్యంతో అతీతమైన భక్తి విశ్వాసాలను తమనాయకత్వమువల్ల ప్రకటించాలి.

ద్వంద్వనాయకత్వము వల్లగాని, బహునాయకత్వమువల్లగాని భక్తివిశ్వాసాలు ప్రకటించుట ప్రమాదభరితము.

విప్లవపక్యతకు పోరాటం

దార్శనాయుతమైన, విశ్వాసపాత్రమైన, నిర్దిష్టమైన, ఏకైక ప్రజాస్వామిక నాయకత్వము ఆత్యవసరం. మంచి నాయకత్వ చిహ్నములన్నీ ఇండియాలోని జాతీయ కాంగ్రెసుకు, ఈజిప్టులోని వాఫ్దపార్టీకి, చైనాలోని క్యుమింటాంగ్ పార్టీకిగలవు. చారిత్రాత్మకమైన సామ్రాజ్య వ్యతిరేక పోరాటములద్వారా సిద్ధాంత, సాంకేతిక ఐక్యతలను, నేర్పును పెంపొందించుకున్నాయీ మూడు సంస్థలు. ఇండోనేషియా లాంటి, సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాట నైశవావస్థయందున్న దేశాలు జాతీయ విప్లవ ఐక్యతను నెలకొల్పుకొన లేకపోయినందున ఇంకను అతివాద, మితవాద విభేదములతో అనైక్యత కలిగిన, బలహీనముగనే వున్నాయనవలసియున్నది.

మన జాతీయకాంగ్రెసు నేటి జాతీయవిప్లవైక్యదశ చేరుకొనుటకు అనేక అగ్నిపరీక్షల నధిగమించవలసి వచ్చింది. 1908 వెరరిస్టులు 1921-22 సహాయ నిరాకరణోద్యమంలో చేరటం, సహాయనిరాకరణ

ఆచార్య రంగా

తత్వం 1924-28 లో పార్లమెంటరీ విధానముకు దావానంగటం, తిరిగి మళ్ళీ 1930-34 లో పోరాట రాజకీయ ప్రాబల్యం, పిమ్మట తిరిగి ఎన్నికల రంగం, అపిమ్మట 'క్విట్ యిండియా విప్లవరంగం' ఇట్లు అనేకదశలనుదాటుకొని, నేడు కాంగ్రెసు జాతీయ విప్లవశక్తుల విశ్వాసార్హమైన ఐక్యసంస్థగాగల్గింది.

విప్లవానుభవ గుణపాఠం

గత పాతికేండ్ల విప్లవానుభవం కాంగ్రెస్‌లో నమైక్యత అవసరమని చాటుతోంది.

ద్వంద్వ నాయకత్వముగాని, బహునాయకత్వముగాని ప్రమాదభరితమనీ, పరీక్షా సమయంలో అవిచేటుతెచ్చిపెట్టునని నిరూపితమైంది.

ఈ గుణపాఠమును కాంగ్రెసు సోషలిస్టులు గూడ కొంతవరకు గ్రహించిరని తలంచనగును. అందువల్లనే 1942 జాతీయ విప్లవంలో ఒక పార్టీగా వారు వ్యవహరించలేదు అని యెంచనగును.

ఏకైక నాయకత్వావశ్యకత కమ్యూనిస్టు ధావోద్వేగులైనవారికి రుచించక పోవచ్చు. ఏకైక నాయకత్వముగాక, నాయకత్వ వికేంద్రీకరణం (విపులీకరించాలంటే బహునాయకత్వం) కావాలనే ప్రమాదకరమైన కోరలి ప్రబలపరుస్తూ చరిత్రనేర్పే గుణపాఠమును విస్మరించదగునా?

పరీక్షాసమయములలో బహు నాయకత్వమువల్ల చేకూరిన చేటును విస్మరించలేము. ఆదిగాక శత్రు వర్గం (సామ్రాజ్యవాదం) ఎట్లు ఒక్కమాటిగ నమైక్యపరచబడెనో, అట్లె విప్లవవర్గాలున్ను యేకైకనాయకత్వమున నమీకరించబడవలెనని గుర్తించటం అత్యవసరం.

పాక్షికవిభేదాలు తగవు

వృద్ధనాయకులు సంఘ వ్యవస్థీకరణమునకు సంబంధించిన అంతరంగిక వ్యవహారములలోనే నిమగ్నులై వున్నారని చిన్నలు పుట్రిస్తూకావడం తగదు. వారిని మితవాదుల్యందంగలెక్కించి, నిందలపాల్జేయటం అంతకుముందే తగదు.

పతిత ప్రజావిప్లవ యుగంలో మనసా, వాచా, కర్మణా సామ్రాజ్యవాద వ్యతిరేకి నిజమైన వామపక్షీయుడు చెబుతు. ఈదృష్టితో తిలకించుచో మన జాతీయ కాంగ్రెసు నిజమైన వామపక్షము, జాతీయ ప్రజావిప్లవ సాంఘిక స్వభావమును వరించినా, కాంగ్రెసు భారత శ్రమశక్తుల పక్షముగ పరిణమించుతున్నట్లు విశదమౌతుంది.

స్వతంత్ర భారత స్వభావమును వర్ణించుటకు కాంగ్రెసు వెనుకాడలేదు. రైతుకూలీ, ప్రజారాజ్యమునే తన లక్ష్యముగ, చారిత్రాత్మకమైన ఆగస్టు తీర్మానంలో కాహటముగ ఉద్ఘాటించింది.

నిర్హేతుక నిందలు

దీన్ని "సోషలిస్టు దృక్పథంలో మాటలు. వనిక వాద దృక్పథంలో చేతలు" అని కొందరు యీసడించవచ్చు. కాని కాంగ్రెసు ప్రజల సంస్థయైంది. ఆ ధనికవర్గాలు సిప్లవాత్మక గాంధేయ పథాను గామియైన కాంగ్రెసు ననుసరిస్తున్నారంటే గత్యంతరంలేకనే అనుసరిస్తున్నారు.

తెలిసిగాని, తెలియకగాని ప్రతి కాంగ్రెస్‌వాది వామపక్షీయుడే.

మనలోమనం కీచులాడుకుంటూ, మితవాద, అతివాద పక్షంవ అభిప్రాయ భేదాలతో, నిందయాపన చేసుకుంటూ హీనపడటం తగదు.

కాంగ్రెసును బలపరచుకొనుటకు మనం సర్వస్వము ధారపోయటానికి సంసిద్ధులంగావాల. యువకులైనవారు రైతు కూలీ, ప్రజాపురోగమాంగళా వాద్యుకొవలనోయి, వారిని 'సామ్యవాద జాతీయ చైతన్య వంతుల'జేసి, ప్రజాక్షేమముకు పాటుపడవలెను.

సంస్థ వ్యవస్థీకరణముకు సంబంధించిన అంతరంగిక సమస్యలు కాంగ్రెసు సంఘాలలో, కాంగ్రెసువారే చర్చించుకోదగునుగాని, కాంగ్రెసు రాజకీయ నాయకత్వము ననుసరిస్తామంటూనే, యువకులు, విద్యార్థులు చాన్ని రచ్చకుతెచ్చి విభేదాలనుపెంచే "ఆగస్టు పూర్వదశ"కు దాటించరాదు.

(ఈనెల 2, 3 తేదులందు కలకత్తాలో జరిగిన బెంగాల్‌రాష్ట్ర విద్యార్థికాంగ్రెసు మహాసభ అధ్యక్షోపన్యాసముననుసరించి)

రాజాజీ రభస

శృతిమించి రాగానపడింది

గాంధిజీ ప్రకటనకు అసంతృప్తి సూచనగా రామనాథ్ నాదార్ రాజీనామా.

1942లో గాంధిజీ రాజాజీని "వెల్లడదమ్మిడీ" అని అన్నారు. కాని 1946 లో పార్లమెంటరీ కార్యక్రమానికి కాంగ్రెస్ దిగేసరికి ఆ"వెల్లని దమ్మిడీ"నే చెలామణీ చేయబూనుకొన్నారు మహాత్ముడు. దాంతో'మహాత్ముడు రాగామరాగ రహితుడేనా' అని తమిళనాడు ఆందోళనచెందుతోన్నది.

వెల్లని దమ్మిడీని చెలామణీ చేయబూనటంలో, గాంధిజీ ముందడుగువేసి, 'రాజాజీ ఆగస్టు అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ, క్విట్ ఇండియా తీర్మానకీర్తిని దశదిశల వ్యాపింపజేస్తున్న తమిళనాడు కాంగ్రెసు అధికారవర్గముపై నిశితవిమర్శ చేశారు తన హరిజన వ్యాసంలో.

బెజవాడలో "నేను రాజాజీకొరకు మద్రాస్ రాలేదని" అన్న మహాత్ముడే, బెజవాడదాటి వెళ్లిన నాల్గురోజులకే, హరిజనపత్రికలో ఒక వ్యాసంవ్రాస్తూ రాజాజీని ఆకాశమునకెత్తి, క్విట్ ఇండియా తేజోమూర్తులను ముఠా (క్లిక్)గా అందు చిత్రించటంతో, కామరాజ్ నాదార్ కినుకవహించారు.

గాంధిజీ ప్రకటన పక్షపాత పూరితమని అభిప్రాయపడుచూ గాంధిజీ అంతటివారు తన్ను, తన అనుచరులను నిందలపాల్జేసినందులకు నిరసన సూచకంగా కామరాజ్ నాదార్‌నాడు తన తమిళనాడు పార్లమెంటరీ బోర్డు అధ్యక్షపదవికి రాజీనామాయిస్తూ యిలా ప్రకటించారు.

"గాంధిజీ ఇక్కడ (మద్రాస్)వుండగా తమిళనాడు కాంగ్రెస్ వ్యవహారాలేమీ మాట్లాడలేదని చాలా బాధగావుంది. ఆయన ముఠా (క్లిక్)అనే పదం ప్రయోగించటం మరీ కష్టంగావుంది.

నేను, నాసహచరులు పార్లమెంటరీ కార్యక్రమాన్ని స్వాతంత్ర్యసంరంభ పురోసాధనగానే భావించాముగాని అన్యంగాదు. ఇక రాజాజీకి ప్రతికూలంగ కాంగ్రెసు వారులలో, ప్రజలలో ఆందోళన జరిగిందంటే ఆయన పాకిస్తాన్ తీర్మానం నాటనుండీ, కాంగ్రెస్‌నుంచి ఆయన రాజీనామాపెట్టిన నాటినుండి ఆయన జరిపిన చర్యలు, చేసిన ఉపన్యాసాలు మూలంగా పెక్కువైంది."

పటేలుకు టెలిగ్రాములవర్షం

—(०)—

మద్రాస్ శాసనసభకు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘం, ఆంధ్రఅభ్యర్థులను సెలెక్టుచేసి కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదముకై శిఫార్సుచేసింది. గతవారం మేము ప్రకటించిన పట్టికలో ఒక్క "చెక్కూరి అభ్యర్థిమాత్రం మల్లి పెద్ది కృష్ణమూర్తి" అని సవరించుకొంటే చాలు. మిగిలిన నిర్ణయాలన్నీ రైటుగానేవున్నాయి. కాన యిట అన్ని పేర్లు పేర్కొనలేము.

—సం. జ. రై.

రాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు శిఫార్సుల వల్ల గుంటూరు, పశ్చిమ గోదావరి, విశాఖ, కృష్ణా జిల్లాలలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. పశ్చిమ గోదావరిజిల్లా పార్లమెంటరీ ప్రతినిధి, బోర్డు సమావేశంనుండి వైటకు (వాకౌట్)వచ్చేసి, "మీటింగంతా ఒక గూడుపుఠాణీ"యని ప్రకటించి, జిల్లా కాంగ్రెస్ వర్కర్ల సమావేశంజరిపి, విషయమంతా వివరించి చెప్పారు.

అనేక నియోజకవర్గాల సెలెక్షనువల్ల అసంతృప్తి తెల్పుతూ, కేంద్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షులు వల్లభాయి పటేలుకు యింతవరకు నూరుకుపైగా టెలిగ్రాములువెళ్ళినాయి. దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి నాయకత్వమున ఒక రాయబారముగూడ నడపాలనే ఆలోచన బయలుదేరింది. 14 తేది (నిన్న) మంగళగిరిలో రాష్ట్ర కాంగ్రెస్ వర్కర్లసభ జరుగుతోంది. దానిలో ఏమి నిర్ణయమైందోమరి!

రాష్ట్ర శిఫారసులవల్ల సరియైనపద్ధతిలో అసంతృప్తితెల్పటం అధర్మంగాదు. కాని, అది హద్దుమీరియుండరాదని మాత్రం హెచ్చరిస్తాము.

కొన్ని కొన్ని ముఠాలతో తమ తమ అభ్యర్థుల సెలెక్షనులో మార్పురాకపోతే, కాంగ్రెస్‌తో పోటీచెయ్యాలనే కుటిల ఆలోచన బయలుదేరినట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

ఇదే నిజమైతే ఉడతవూపులకు కాంగ్రెసు బెదరదని, పదవీవ్యామోహ గోముఖవ్యాఘ్రాలకు కాంగ్రెస్‌లో తావుండరాదనీమాత్రంహెచ్చరించకతప్పదు.

కేంద్రపార్లమెంటరీబోర్డుగూడ, న్యాయపది అంటో దనకారకమైన శిఫార్సుల నామోదించక, నిజపరిస్థితులను వెంటనే సాకల్యముగ, విచారించిన పిమ్మటనే అభ్యర్థుల నిర్ణయం చేయుటం మంచిది. ఆంధ్ర కాంగ్రెసు సాగరంలో చెలరేగిన తుఫాను సమసిపోవుటకిదియే రాజమార్గము.

Andhra Dental Clinic

(OPP: THE ANDHRA BANK)

TRUNKROAD - NELLORE.



ఆంధ్ర దంత వైద్యాలయము

ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఆంధ్రా బ్యాంకు యెదురుగా శ్రీ మంచూరు రామయ్య శ్రేష్ఠిగారి భవనం మేడపైన డా. శ్రీ మోహనరావుగారితో అన్నివిధములగు దంత చికిత్సలకు, అందమైన పళ్లు కట్టుకొనుటకు సంప్రదించండి.

అమ్మబడును
★
అచ్చంరంగూన్ టేకు సరములు, దూలములు, కూచములు, దంతులు, తలుపులు, ద్వారబంధములు. కిటికీలు, చెక్కలు, అన్ని సెట్లు టోకుగాను, సైజువారి.
పులి వెంకటసుబ్బయ్య, సైకిల్‌షాప్, ట్రంకురోడ్డు . నెల్లూరు.

NF. 3/10-2



"గృహాధికారిణిచేయు ఎన్నిక"

ఆభరణాలు, చీరెలు అవసరమే: సందేహంలేదు. కాని తెలివిగల వనిత జీవితభీమాపద్ధతినో. తనకు చెందో పద్ధతినో "ఎండోమెంటు పాలసీ" కోరుకుంటుంది. ఎందువల్ల: తన మనోభీష్టానుసారం సహాయంచేయగల శక్తిని దేకూర్చుతుందది.

నేషనల్
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా.

మద్రాసుబ్రాంచి :
నేషనల్ ఇన్సూరెన్సుకంపెనీ బిల్డింగ్సు,
362 వైనాబజార్‌రోడ్డు, ఎస్ప్లనేడ్.
సబ్‌ఆఫీసులు : బెంగుళూరు . మదరాసు.

ధర స్వల్పం: ఫలమధికం:
"పెయిన్ ఆఫ్ టాబ్లెట్సు"
అన్ని నొప్పులకు జ్వరాలకు—
"బేబీ లాక్సు" మలబద్ధకాలకు—
అమోఘముగా పనిచేయును.
అన్ని షాపులలోను దొరకును. లేనిచో—
ఏ. బి. అండ్ కో.,
సోల్ డిస్ట్రిబ్యూటర్సు, మాన్యుఫ్యాక్చరర్సు అండ్ కమీషన్ ఏజంట్సు.
బ్రాహ్మణనిడుమానూరు (పోస్టు) గుంటూరుజిల్లా.

సైజాములో వ్రాసినట్లు కావలెను.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అబ్బాదిదారుమంది మిమ్ములెచేసుకున్నలేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు.

విమర్శాతరంగాలు

మొగుణ్ణికొట్టి మొత్తుకునే ముత్తయిదు

మొగుణ్ణికొట్టి మొత్తుకునే చందంగావుంది మన మాస్కో- మానసపుత్రుల విపరీతవైఖరి.

ధర్మబలం లేకపోయినాసరే, హఠాత్తుగ మెరుపుదాడి (బ్లిట్జ్‌క్రీగ్) సాగించి, బెదరగొట్టి విజయం సంపాదించవచ్చునని ఆశించిన హిట్లర్ వెళ్లికిలపడిపోయినా: నాటి 'రక్తస్నానం' యింకను వంపూర్ణంకాలేదు:

ఇంతలోనే రాంచీలో రెడ్‌బ్లిట్జ్ క్రీగ్ సాగించారు. మాస్కో- భారతపుత్రులు,

తుపాకులు, మరఫిరంగులు యుద్ధరంగంలోనే మెరుపుదాడి మాయమై 'ధర్మం' జయించిందని విన్నటివరకు "ప్రజాయుద్ధ"మంగంతా. పేజీలకు పేజీల వ్యాసాలు, బొమ్మలు వ్రాసినవారు "సోడాబుడ్లు లాఠీల యుద్ధరంగం"లో ధర్మేతర మెరుపుదాడి ఫలించదని ఒక్క- తిలమైన తలంచలేకపోవటం శోచనీయం.

'పదిమందిని చంపితేగాని వైద్యుడుగాడొరడు.' అని పెద్దలు వూరకనే అన్నారా? అట్లాగే ఒకటికి పదిదెబ్బలైనా తగిలితేగాని ధర్మబలం గుర్తించరుగాబోలు:

నేటికైనా 'అధర్మం' జయించదని కమ్యూనిస్టులు గుర్తిస్తే సంతోషిస్తాం:

బొంబాయిలో నేతాజీ సుభాషచంద్రబోస్ జయంతినాడు సముద్రతీర సభనుండి ప్రశాంతంగా యెవరిపాటికి వారు యిళ్లకు వెళ్లిపోతుంటే, వారిమీద రాళ్లు సోడాబుడ్లువిసరటం దేనికి: దావపిలకగొట్టించుకోవటం దేనికి:

దీన్నేకాబోలు దారినపొయ్యే శనేశ్వరాన్ని ఆహ్వానించుకోవటం అంటారు.

కయ్యానికి కవ్వించి కదనరంగంలో కాలికి బుద్ధిచెప్పినవారు, చెప్పుక్రింది తేలువలె పడివుండక, పైగా పిల్లిపేషాలెందుకు? చేసినతప్పుకు చెంపలేసుకుని "మమ్మ కొట్టారంటో కుయ్యోమొర్రో" అని మొత్తుకోవటమెందుకు?

ఈదొంగవేషాలన్నీ యెవరి సానుభూతి సంపాదించటానికి?

గాంధిజీ నియమించిన మధ్యవర్తి - మీకు చాలావరకు అనుకూలంగా తీర్పుయిచ్చిన దేశాయిగారికి గూడ యీ మీ దొంగయెత్తులు రోతపుట్టించాయి. ఇక ఇతరజనంమాట వేరుగచెప్పవలెనా?

నిజం తెలిసేదాక 'అయ్యోపాపం' అన్నారు.

కాని యిక యిప్పుడేమంటారు? 'మొగుణ్ణికొట్టి మొత్తుకునే ముత్తయిదు'లంటారు.

చేసుకున్నవారికి చేసుకున్నంత- కాకపోతే ఎంతకాలం ఎవరిని మోసగిస్తారు:

* * *

గాంధిజీ నిర్మాణకార్యక్రమంలో హరిజనసేవ ఒక ప్రధానహంశం:

హరిజనులకు ప్రవేశంలేని దేవాలయాలలో దేవుడే లేడని గాంధీజీమతంగూడ. "హరిజనసేవా హరిసేవేరా" అని ఒక కవి కీర్తించనే కీర్తించాడుగూడ.

కాంగ్రెస్‌వాదులైన యెవ్వరు "హరిజనోద్ధరణ" గురించి ఒక్క- వుపన్యాసమైన యివ్వకుండ వుండలేరు. ఇక హరిజనహాస్టళ్ళునిర్వహణద్వారా "ప్రత్యక్ష హరిజనసేవ" చేస్తున్నవారి విషయం చెప్పనక్కరలేదు.

కాని వారుచేస్తున్నది 'సేవ' అనుకొంటేనే అది రాతేస్తుంది. 'అధికారం చెలాయిస్తున్నా'మనే తత్వం పొడసూపింపలంటే—గాంధిజీని, దేశాన్ని, ప్రపంచాన్ని మోసగించటమన్నమాటే—

గాంధిజీ ఆంధ్రదేశంలో తన హరిజనసేవా సందేశాన్ని పునరుద్ఘాటించి పట్టుమని పదిరోజులైన కాలేదు. తెనాలిలో "హరిజనోద్ధారకులు" యెవరు కట్టించిన పాకలు వారు పీక్కుపోయారట: అంతేగాదు హరిజనసేవా ధోరణులు హరిజనవిద్యార్థులను పుస్తకబాధలు: (స్థలాంతరమున వార్త చూడవగును)

ఈవిధంగా రభసచేసుకొనేటువంటి ఆసలు హరిజనసేవ అని మోసగించటం ప్రారంభించినది యెవరు ప్రాచేయపద్ధతిపెద్ద సంఘ శ్రేయోదాయకులను?

తెనాలిలో హరిజనసేవక, హరిజన విద్యార్థివృత్తి ప్రయత్నాలకు ఇట్టి కళంకంరావటం సహింపదగినదిగాదు. ఆంధ్ర జాతీయోద్యమ చరిత్రలో అగ్రతాంబూలం నందుకొంగం తెనాలికీర్తిని మంటిపాలు చేస్తున్నారీ పెద్దలు.

దాతలకులోనైన హరిజనహాస్టలు విద్యార్థులకు అవసర సదుపాయములన్నింటిని కల్గించి "మాయసేవ"కులకుపాఠంనేర్పి, చెంపకు చెప్పుబెట్టినట్లు తెనాలికీర్తికి భంగంకల్గించిన యీ అపకీర్తిని తొలగించుకొందురుగాక:

వున్న దున్నట్లు

"జోషి-మాక్స్‌వెల్ లేఖలు సార్వత్రిక పద్మాయి. కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వముతోను, సి. ఐ. డి. శాఖతోను నీచమైన ఒడంబడిక చేసుకొనినట్లు వాటివలన స్పష్టమైంది. ఈ ఒడంబడిక ఫలితంగా ఆగస్టు పుద్యమానికి, ఆజాద్ హింద్ ఫౌజుకు చెందినవారిని కమ్యూనిస్టులు ప్రభుత్వానికి అప్పగించారు.

ఈ లేఖలను ప్రచురించవలసినదిగా నేను పట్టుపట్టినపుడు వీలులేదని చెప్పారు." —బాట్లీవాలా.

బాట్లీవాలా కమ్యూనిస్టుపార్టీనుండి వైటపడుటకీ లేఖలేకారణం. విదేశాలలో (అమెరికా, యింగ్లండ్‌లో) కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం సల్పవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ బాట్లీవాలా నాదేశించింది. కాని ఆయన ఆ పాపకార్యమున కియ్యకొండనెనట. సరే అతే 'యుద్ధనైనా'కువెళ్లి, అక్కడ కమ్యూనిస్టులతో సన్నిహిత సంబంధాలు నేర్పరచుటకు వెళ్లమన్నారు జోషి. సరేనని అంగీకరించిన బాట్లీవాలా చేతికి 'పొరపాటున నైనా పైలు బదులు 'జోషి-మాక్స్‌వెల్ లేఖల' పైలు వచ్చింది' అది చదువుకొని నిర్ఘాంతపోయి దేశద్రోహపార్టీనుండి వైటబడ్డాడు (ఆధారం FORUM)

పెదపుత్తేడురోడ్డు

గండవరంమీదుగా పెదపుత్తేడుపొయ్యే రోడ్డు చాలా అధ్వాన్నంగావుంది. రోడ్డుమధ్య వాగొకటి రెండుసిలువులలోకు గండి యేర్పడి బండ్లు రాకపోకలకు చాలా ఆటంకంగావుంది. దారిలో అల్లూరు కాల్వగూడ అడ్డంవుంది. ఈ రెండుచోట్ల వాగులకు వంతెనలు నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్గించాలని జిల్లాబోర్డును కోరుతున్నాను. —పెంచల్.

శిరిపురం

సత్తెనపల్లి తాలూకా శిరిపురం గ్రామంలో 3 తేదీన జనం యుద్ధలాగడిచే రథంపై జాతీయ నాయకుల పటముల వూరేగింపు. అడుసుమల్లి వరసింహారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. సభలో గుం. జి. రైతు కాంగ్రెస్ సహాయకార్యదర్శి సత్యనారాయణరెడ్డి, విద్యార్థికాంగ్రెస్ కార్యదర్శి పుటా వెంకటేశ్వర్లు, జనాబ్ ఇస్మాయిల్‌గారలు "కాంగ్రెసుతత్వము, ఎన్నికల పోరాటము"గూర్చి వుపన్యసించిరి. (మా. ప్ర.)

లోకాభిరామాయణం

—మండి జగన్నాథం.

మన లలిత కళాభిమానులకి హృదయంగమమైనవిషయం: 45 నిమిషాలలో 25 శతాబ్దముల చరిత్రను ప్రస్తుతీకరించి 'అమర భారత్' (India Immortal)అనే నాట్యకళావ్యక్తకావ్యంలో చిత్రీకరించడమైనది. ఇండియన్ పీపుల్సు థియేటర్ అసోసియేషన్‌వారు దీనిని కలకత్తాలో ప్రదర్శించారు. భారతచరిత్రలోగల వివిధ జాతుల సమ్మేళనాన్ని విచిత్రభంగిమలలో చిత్రించి, విదేశీ 'మాంత్రికుని' ఆగమనం. తదనంతరం మనదేశంలో కల్గినఅపూర్వ పరిణామం, చైతన్యవంతమైన నేటి ప్రజాతంత్ర్యమార్గ పరివర్తనంవరకు ఇతివృత్తాన్ని తీసుకవచ్చారు.— ఆధారం: బొంబాయిక్రానికల్ వారపత్రిక 20-1-46.

ఆంధ్రరాష్ట్రచరిత్రను ఈవిధంగా చిత్రించగల మార్గాన్ని నవ్యమైన మన కళాభారత బృందం అన్వేషింపరాదా?

తత్త్రీవర్యాయం పిల్చరాగానే కాంగ్రెస్ ఆజ్ఞను శిరసావహించి మేము, మాపార్టీ ఆమఱంత బృందాలన్నీ గుండంలో దూకగలం. కామ్రేడ్ యస్ ఎ. డాంగే కమ్యూనిస్టునాయకుడు (బొంబాయిలో గావించిన ఒక ప్రకటనలో).

ఈపర్యాయం ఎవరికోసం దూకుతారయ్యా డాంగే మహాశయా, పిఛా, పీ తలలో పేనూ కిక్కురుమనకుండా దూకవద్దూ? మీ పితరులకు మీ మాతీమిత్రులకు దెలిపింది: ఈపర్యాయం గుండంలో దూకకపోతే మీ పితరులు మిమ్మల్ని కొంతకోయరూ:

నేతాజీ మతం: అమెరికాకు జార్జి వాషింగ్టన్, రష్యనులకు లెనిన్, ఇంగ్లాండుకు నెల్సన్ ఎట్టివారో మన కట్టిమనిషి నేతాజీ సుభాషచంద్రబోస్. నేతాజీ సాహసము, సమయస్ఫూర్తి, ధైర్యస్థైర్యములు నిరుపమానములు. నేతాజీ లోకమాన్యునికి నిజమైనశిష్యుడు. ఇంగ్లాండు యిబ్బంది యిండియా అవకాశం-యిదీ లోకమాన్య తిలక్ మతం. —శ్రీప్రకాశం (నేతాజీ జయంత్యుత్సవసభ పాట్నాలోగావించినప్రసంగం.)

స్వీకారం - సమీక్షలు

గాంధేయవిజయం:- గాంధిజీ నిర్మాణసూత్రములు హృదయముగాగల నాటకం. కర్త యడ్లపల్లి కోటయ్య. వెల 1-8-0. ప్రాప్తిస్థానం టి మోహనరావు పబ్లిషర్సు. తెనాలి.

నవోదయ

పింగళి వెంకటశేషయ్యగారి సంపాదకత్వాన వెలువడుతూన్న ఆంధ్రాభ్యుదయానికి పాటుపడే సచిత్ర వారపత్రిక. ప్రతివెల ఆరు అణాలు. శ్రీ శేషయ్యగారు ఆంధ్రపత్రికద్వారా ఆంధ్రలోకానికి చిరపరిచితులే. ఆంధ్రప్రముఖుల రచనలతో 'నవోదయ' ప్రథమ విశేషసంచిక సర్వాంగ సుందరంగావుంది. ఆంధ్రదేశాభ్యుదయానికి నవోదయ సేవచేస్తూ పురోగమిస్తుందని ఆశిస్తున్నాము. సర్ కొండ వెంకట రామమూర్తి పంతులుగారు, సర్ వేపా రామేశం పంతులుగారు, మల్లంపల్లి, నార్ల, కాశా మొదలైనవారి రచనలతో యీసంచిక ఆకర్షణీయంగావుంది.

★

దీనప్రభ: బెజవాడనుంచి వెలువడే సచిత్ర మాసపత్రిక. సంపాదకుడు భట్టకుమారస్వామి. ప్రతివెల నాలుగణాలు. దీనరక్షా పరతంత్రుడైన మహాత్మునికి అంకితంచేయబడిన ప్రథమసంచిక అందుకున్నాము. సర్వాంగసుందరంగా వుంది. దీనజనాభ్యుదయానికి దీనప్రభ పాటుపడుతూ తన ప్రభల ఆంధ్రలోకంలో చిరస్థాయిచేసుకొంటుందని ఆశిస్తున్నాం.

★

మంగళపాండ్య సిరిదార దుండగాలు (ఒకేపుస్తకంలో రెండుచిత్రకథలు). రచయిత: ఆలా వెంకటసుబ్బారావు. దొరకుచోటు: భారతజాతీయ కళామండలి, కావలి.

భారతీయ బోధామృతం (పద్యాలు) వెల 4 అణాలు
రచన: ముదునూరు పున్నయ్యశాస్త్రి
దొరుకుచోటు: శ్రీ సుగ్గ జుకెడిపో, ఒంగోలు.

CALCUTTA
N. N. SEN & Co's
KESHRANJAN HAIR OIL
'Infallible remedy for giddiness and other brain complaints'
Rajah of Mandasa, Ganjam.
Stockists:- C. R. GOPAL BROS, Nellore.

ఆసేతు హిమాచల పర్యంతం

దాహమైనపుడు బావి త్రవ్వటం!

కరువు నివారణకు ప్రభుత్వాధికారుల నేటిప్రయత్నాలు ఫలించునా?

"అధికాహారోత్పత్తి" యిది యుద్ధకాలపు నినాదం. "తక్కువఆహారాన్ని" సేవించండి. ఇది యుద్ధానంతరపు సామ్రాజ్యవాదంహితవు. 43 సంవత్సరమున ఒక్క వంగరాష్ట్రములోనే అన్నార్తుల మరణాలను విన్నాము. ఇక యిప్పుడు భారతదేశము అంతటి నుండి ఈవార్తలతోనే పత్రికలపేటీలు నిండిపోతున్నాయి. యిప్పటికె దేశమంతటా కరువు వాతావరణము ఏర్పడిపోయింది. ఆహారపదార్థాంకొరత ఏర్పడిందనుకోవడం అబద్ధం. దొంగమార్కెట్టుదార్లు, లంచగొండీలు, వారివారి 'విధులు' చక్కగ నెరవేర్చుకొనేదానికి పూనుకోలేకున్నారు. అసలె తక్కువగ వున్న ఆహారం వీరి చర్యలతో వున్నదికూడ కన్పడకుండా పోతుంది. కారణం ప్రజాప్రభుత్వం లేకపోవడం. వచ్చేఆర్డర్లు ఒకరకం, అరిగెవ్యవహారం మరోవిధం. యితరదేశాలనుండి కొంతకొరతను పూర్తిచేయగల్గినా అచ్చట పంపిణీవిధానం సరిలేనంత కాలం ప్రజల వస్తులతో మరణాలసంఖ్య పెరగక తప్పదు. కరువు తీరా నెత్తిమీదకు వచ్చినతరువాత దాని నివారణకు ఆలోచనలు చేయడంమాత్రం మొదలెట్టారు. యింకో రెండునెలల్లోనె తీవ్రమయిన పరిస్థితి ఎదుర్కోబోతున్నామనిపిస్తుంది. ప్రభుత్వరాయబారవర్గం బ్రిటన్‌పోయి భారతదేశానికికూడా 'మాదాకవళమని' అడుక్కోబోతున్నారు. ఇంతలోనె ప్రపంచంలో ఆహారసమస్య తీవ్రరూపందాల్చిందని మిత్రరాజ్యసమితి చర్చలవార్తలు వస్తున్నాయి. సహాయం చేయగలిగినదేశం అనుకున్న అమెరికానుండికూడ యిలాంటివార్తే వచ్చింది. అమెరికా వ్యవసాయశాఖ కార్యదర్శి "ఇను ప్రమాదంగల ప్రాచ్య ప్రాంతాలకుధారిగ ఎగుమతులు చేయగలమనే వాగ్దానంఇవ్వలే"నన్నాడు. ఇకపోతె శాస్త్రీయంగవ్యవసాయాన్ని అభివృద్ధిచేసి హెచ్చువంటను పండించగలుగుచున్న రష్యామైననేమో. ఏమైనప్పటికి వంగరాష్ట్రపు క్షామంకంటె భారతదేశం ప్రమాదమైన పరిస్థితిలో చిక్కుకోబోతుంది. బ్రిటన్‌పోయిన రాయబారవర్గములో ప్రజాప్రతినిధులయిన కాంగ్రెసువారుచేరి, యితరులను దేబిరించి అడగలేరు. 'యుద్ధాన్నుండి రక్షిస్తామన్న సామ్రాజ్యవాదప్రభుత్వముదే ఈక్షామప్రమాదంనుండి బయటపడవేసె బాధ్యతకూడనని' కాంగ్రెసువాదులు చెప్పివేసినారు. ఈసారికరువువస్తే విప్లవంతప్పదు' అన్నారు జవహర్.

మనరాష్ట్రంలో మరీ విపరీతమైన పరిస్థితి. స్వయంగ పరిశీలించి పరిష్కారం చేద్దామనేఆశతో వేవెల మనరాష్ట్రానికివచ్చి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. క్రిందివుద్యోగులు ప్రజలను పీడించేవిషయంలో మాత్రము తు. చ. లు తప్పకుండ అమలుపరచగలరుగాని ప్రజావసరాల విషయంలోమాత్రం పైఆర్డరులు అమలుజరగవు. యిలాంటిపరిస్థితులలో అసలె చాలిచాలకుండవున్న రేషనును 4 వ వంతు తగ్గించేరారు. మన రాష్ట్రంలో. రేషన్ ప్రదేశము విస్తరింపబడబోతుంది. ధాన్యసేకరణ యింకా హెచ్చవబోతుంది. ఈవిధానాలన్నిటివలన యింకా ఎక్కువ ఉద్యోగవర్గం ఏర్పడడం, యింకా అవినీతిపెరగడం తప్ప వేరేగా ఆహారసమస్య పరిష్కరింపబడబోదు ఈసామ్రాజ్యవాదపాలనక్రింద.

మంత్రివర్గాలు

అస్సాములో ఆరంభమైంది కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడడం. గోపీనాథ్ బార్డోలాయి నాయకత్వాన కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడింది. సింధులో జాతీయ ముస్లింలు, సయ్యద్ గ్రూపు కాంగ్రెసు పార్టీలు కలిసి "మిశ్రమపార్టీగ" చేరుకున్నాయి. ఈ పార్టీ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను అమలుపరచేదానికి సిద్ధపడడం జాతీయవాదానికి గెలుపు. యీ మిశ్రమంతో కాంగ్రెసుపార్టీ, జాతీయ ముస్లింపార్టీలనే భేదాలులేకుండా ఒకేఒకపార్టీగ ఏర్పడింది. సయ్యద్‌ను నాయకునిగ ఎన్నుకొన్నారు మొత్తం 28 మంది కలిసి. ముస్లింలీగువారు 28మంది మాత్రమే. యూరోపియనులు ముగ్గురు. ఇక మైనార్టీ పార్టీగనున్న ముస్లింలీగునే గవర్నరుగారు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందని పిల్చారు. అన్నిపార్టీలతో కూడిన మంత్రివర్గము ఏర్పడండే. స్థిరమైన ప్రభుత్వము ఏర్పడి ప్రజాసమస్యలను పరిష్కరించజాలదు. అందుకే ఆజాద్ అఖిలపక్ష మంత్రివర్గము యేర్పరాలని సెలవిచ్చారు. కాని ముస్లింలీగు అధికారవ్యామోహంతో ఒంటరిగానే మంత్రివర్గాని ఏర్పరచి "మిశ్రమపార్టీని" గాకుండా ప్రత్యేకంగా కాంగ్రెసును కలిసి రమ్మంటారు. కాంగ్రెసువారు సయ్యద్‌ను కలుసుకోవలసిందని సమాధానం. దీంతో ముస్లింలీగువారి "విభజన" పాచిక పారలేదు. సింధులో మైనారిటీపార్టీని పిలవడంతో సామ్రాజ్యవాదపు దొరతనమేదో బయటపడిపోయింది. మొదటి అసెంబ్లీ సమావేశములో "అవిశ్వాస తీర్మానం" రాబోతుంది ఒకేపార్టీ ప్రభుత్వము సింధులో వున్నన్నాళ్లు ప్రజాసమస్యలను పరిష్కరించుటకు వ్యాసు కానేబదులు వారి అధికారాల నిలబెట్టుకునే ప్రయత్నయంలోనే వారి సమయమంతా గడిచిపోతుంది. మైనారిటీపార్టీ గవర్నరుగారిదయతో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి కృత్రిమమైన బలం సంపాదించగలిగినా కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు జాతీయవాదానికి, ప్రజాసేవాతత్పరతకు విజయం. నిజమైన విజయం కలిగిందని చెప్పకతప్పదు. సింధు జాతీయవాద విజయముతో ముస్లింలీగువారి పాకిస్థాన్ సిద్ధాంతులకు విశృంఖలాకల్గింది

పంజాబులో వార్తలు, సరిహద్దురాష్ట్రం ఫలితాలు, బెంగాల్ రాజకీయాలు. పాకిస్థాన్ వాదానికి తావు లేదని రుజువుచేస్తున్నాయి, జాతీయ స్వాతంత్ర్యపిపాస ఎంతగావున్నదో యీ ఎన్నికల ఫలితాలె చెప్పుచున్నాయి. "నిర్మాణయుక్త పోరాటంలో ఇక స్వాతంత్ర్య పోరాటశక్తులను సమీకరించడమే కాంగ్రెసు కార్యక్రమం.

17 తేదినుండి రేషన్ తగ్గింపు!

ప్రస్తుతానికి. ఫిబ్రవరి 17 ఆదివారంనుండి అమలులోకి వచ్చేటట్లుగా మద్రాస్ ప్రభుత్వం వారు రేషన్లు తగ్గించారు. అవసరమైతే ఇంకా గూడ తగ్గిస్తారట. ఇక 17 తేదినుండి ఈ క్రిందివిధంగామాత్రమే ఆహారపదార్థాలరేషన్ యివ్వబడును.

వరిఅన్నం తినేవారికి: రోజుకు 12 ఔన్సులు (3 సవటాకులు) బియ్యం. కావాలిస్తే బియ్యం తగ్గించుకొని గోధుమ, జొన్నలు తినుకోవచ్చు.

జొన్నలు, గోధుమలు తినేవారికి: రోజుకు 12 ఔన్సులు (3 సవటాకులు). కావాలిస్తే అందులో ఏదైనా రెండు ఔన్సులు తగ్గించుకొని ½ సవటాకు బియ్యం తీసుకోవచ్చు. అన్నీ కలిపితినేవారికి: రోజుకు 4 ఔన్సులు (1 సవటాకు) బియ్యమున్నూ, 8 ఔన్సులకు (2 సవటాకులు) గోధుమలు, జొన్నలు.

సేకరణగమాత్రం పుష్కలంగా రేషన్ షాపులలో కావలసినవారికి దొరకనిసంత యిస్తారు.

హోటళ్లలో వరి, గోధుమ, జొన్నలలో ఒకదానివిబదులు ఒకటి వడ్డించటానికి వీలు లేదు. అది త్వరలో ప్రభుత్వం ఉత్తరువు చేయబోతున్నారట

ఆంధ్రదేశగ్రంథాలయ మహాసభలు

మార్చి 1, 2, 3 తేదులందు ఆలంపూరుతాలూకా క్యాతూరుగ్రామంలో జరుగును. సభ్యత్వ. ప్రతినిధి రుసుములుకలసి 2 రూ.

పేదవిద్యార్థికాంగ్రెసు సేవకుల సహాయనిధి

విశాఖమహాసభలో ఉత్సాహాతిశయం.

3 వ తేదీన శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతన జరిగిన విశాఖజిల్లా విద్యార్థికాంగ్రెసు మహాసభలో పేదవిద్యార్థుల సహాయనిధికి విజ్ఞప్తిచేయగా వి. రామకృష్ణరావు ఒక వుంగరము, ఓరుగంటి మల్లారావు ఒకకలం, లోగారావు కళ్లజోడును, మైక్ ఆపరేటరు ట్యాబరీలైటు, పోతప్రగడ కృష్ణకుమారి (8 సం॥ బాలిక) వుంగరము, కెంపు: శ్రీహరిరావు ఒకబంగారుపిన్నీసును, యింకొకాయన బంగారు చేతిగుండీలను సమర్పించారు. పై వస్తువులను వేలం వేశారు. అప్పలస్వామి వుంగరాన్ని రు 118 లకు. కలాన్ని హీరాలాల్జీ రు 41 లకు. ఎం. ఎస్. కృష్ణారావు బంగారుగుండీని రు 32 లకు కొన్నారు. గుండీ తిరిగియిచ్చివేశారు. చిల్లరవసూళ్లుగూడకలిసి మొత్తం రు 290 లు వసూలయినవి. యింకాకొన్నివస్తువులు వేలంవేయలేదు.

పైదాతలందరికి ఆంధ్రవిద్యార్థికాంగ్రెసుపక్షాన అభివందనాలు. ఎల్లరు ఈపేదవిద్యార్థుల నిధికి విరాళములు విరివిగ పంపవలసినదిగ ప్రార్థన.

ఎ. ఎస్. ఆర్. కృష్ణ,
కార్యదర్శి, ఆం. రా. విద్యార్థికాంగ్రెసు.

"హరిజనహాస్టల్ పీకినవుద్యోగం"

హరిజనహాస్టలుకు ఎవరుకట్టించిన పాకలను వారె పీక్కుపోయారు. మిగిలిందిఒకటి. అదికూడ 23 వ తేదీపీక్కుపోయారు విద్యార్థులు బడికివెళ్ళినసమయంలో. హాస్టలునడుపుచున్న కొమ్మూరి కాశీగారు ఆసాయంత్రం ఎంక్వైరీచేస్తూ పీక్కువెళ్లేటప్పుడు యెందుకుఆపలేదని విద్యార్థులను కర్రలతో బాదమోదారు. మిగిలినవిద్యార్థులను ఒకరోజంతా పస్తుంచారు. యిక రేషనింగు విషయంలో చాల అవ్యవస్థంగయున్నది. అర్ధాకలితో విద్యార్థులు అలమటిస్తున్నారు. వచ్చే ఆదాయమును సరిగ ఖర్చుపెట్టుటలేదని, యికనైన కరుణగలిగి విద్యార్థులకు తగువసతులు కల్పించవలసిందని తెనాలి విద్యార్థికాంగ్రెసు కార్యదర్శి బసవ పున్నయ్యగారు వ్రాస్తున్నారు.

స్థిరాస్థి వేలం

కావలి డి. ము. కోర్టులో

నెల్లూరు అసలు 300/44 ఇ. పి. 135/44

వాది: రామిశెట్టి వెంకటసుబ్బయ్య

ప్రతివాది: పగడాల చెంగయ్య

యీ క్రింద వివరించిన స్థిరాస్తిని కావలి డి. ము. కోర్టువద్ద 28—2—46 తేదీ యేలం వేయబడును. సదరు యేలంలో కొనతలంచినవారు పాటలు పెట్టికొనవచ్చును.

నెల్లూరు రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాళెం సబ్ రిజిష్ట్రరులో చేరిన కోవూరు తాలూకా కొత్తవంగల్లు గ్రామంలో 108 నెంబరు పట్టా దాఖలా

మాగాణి సర్వే నె 1551-B రు యు. 1—50 ట్లు
డిటో సర్వే నె 1551-C రు యు. 2— 7 ట్లు
కుల్లు యు 3—57 ట్లులో

సగం యు 1.78½ ట్లుకు హద్దులు. తూ. పగడాల రామయ్య భూమి, దః దక్కా రామయ్య భూమి ప. పగడాల రామయ్య భూమి, వు పూటుకాలువ, యీ హద్దులలోని సదరు యు 1.78½ ట్లు క్రయం రు. 530.

(2) డిటో గ్రామంలో నె 68 రు పట్టా దాఖలా మాగాణి సర్వే నె 1553—2 రు యు 1.80 ట్లులో దక్షిణం యు 0.50 ట్లకు హద్దులు. తూ. పగడాల కోటయ్య భూమి, ద ప్రతివాది తాలూకు భూమి, ప. వొంక, వు. పగడాల క్రిష్టయ్య తాలూకు భూమి యీ హద్దులలోని సదరు యు 0.50 ట్లు క్రయం రు 160.

(3) డిటో గ్రామంలో నె 25 రు పట్టా మాగాణి సర్వే నె 1490 రు యు 7.42 ట్లుకో మధ్య యు 1.0కు హద్దులు. తూ. బొంతి జాలయ్య భూమి, ద. కాలవ, ప. పాటిదం కాలవ, వు. పూలు కాలవ. యీ హద్దులలోని సదరు యు 1.0ట్లు క్రయం రు 300 లు.

(4) డిటో గ్రామంలో నె 248 రు పట్టా దాఖలా మాగాణి సర్వే నె 1550 B రు యు 1.27 ట్లులో వుత్తరం యు 1.0 కు హద్దులు. తూ. పగడాల రామయ్యభూమి, ద ప్రతివాది తాలూకు భూమి, వే. వొంక, వు. పగడాల క్రిష్టయ్య భూమి, యీ హద్దులలోని యు 1.0 క్రయం రు 300 లు.

(5) డిటో గ్రామంలో నె 130 రు పట్టా దాఖలా మాగాణి సర్వే నె 1487 రు యు 8.60 ట్లులో తూ. యు 3.0 లకు హద్దులు తూ. కాలవ, ద. మాదాల వెంకటసుబ్బయ్య భూమి, ప. కొండేటి అదెమ్మ భూమి, వు. పూలు కాలవ. యీ హద్దులలోని సదరు యు 3.0 క్రయం రు 810 లు కుల్లు రు 2100 లు.

డి. రంగయ్య బి. ఏ. ప్లీడరు.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.



ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేతి రుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

గుమాస్తా కావాలి.

నెల్లూరు స్టోన్‌హౌసుపేట, బారతీది ఫ్యాక్టరీకి గుమాస్తా కావాలి.

వై. అన్నపూర్ణమ్మ,
ప్రొప్రయిటర్.

కావలి డి. ము. కోర్టులో
అసలు నెం 220/45.

వాది: పీలిశెట్టి లింగయ్య సాకిన్ కావలి
ప్రతివాదులు: (11) మూర్ఖటి వెంకటసుబ్బయ్య కుమారుడు క్రిష్ణయ్య సాకిన్ గోవనపాలెగ్రామం

యీ నెంబరున వారి సివగయిరాలపైన దావా పెట్యాలు చాలా భూములయందు వాదికిగల ⅓ వ బాగంకు సంబంధించిన హక్కును స్థిరపరిచింపు మనే మొదలగు పరిహారములకు దావా చేశియున్నం దున నోటీసు నిమిత్తం 28-2-46 తేది వాయిదా వేయబడియున్నది.

సిద్ధాంతి వెంకటసుబ్బయ్య, వాది-ప్లీడరు.

కావలి డి. ము. కోర్టులో

E. P. 209/45. N. Sc 1028/36.

వాది: చిన్ని వెంకటచలంశెట్టి
ప్రతివాది: దొడ్ల పట్టాభిరామరెడ్డి
సాకిన్ అల్లూరు-కోవూరు తాలూకా.

యీ నెంబరులో సేల్ నోటీసు నిమిత్తం సీకు 20-2-46 తేదికి వాయిదా వేయబడివున్నది గనుక సదరు వాయిదారోజున సీవు హాజరై సీకుగల ఆక్షే పణలు తెల్పుకోవలెను.

వసుమర్తి సత్యనారాయణ, వాది-వకీలు.



తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మం దులను వాడటం చాలా వెట్టితనం"


అవ్వటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయే గాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాస హరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గు పోయి, శ్వాసదారాళముగుటయేగాక, శ్లేష్మకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నడుము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొద లగు గుండెజబ్బులకు శ్వాసహరి (పీలిరంగు ప్యాకెట్టు) ను వాడుడు. మలబద్ధకము, పురి టేషులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులుగు వారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యా కెట్టు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను, 3, 6, 12 డొప్పుల ప్రైజులలో, రు 3-8-0, 5-12-0, 10-0-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో, ప్రైనాబజారురోడ్డు,
.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్—తంబుచెట్టివీధి
.. అమృత రత్నాకర ఫార్మసి.
గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు:
డాక్టర్ పురోహిత్
ఫార్మసీ,
కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI

జమీన్ రైతు

15—2—46 :: శుక్రవారం

రాజవైద్యము

అసలే అర్ధాన్నము తింటున్న ప్రజలు అదనంగా నాల్గోవంతు ఆహారం తగ్గించు కోవలసివచ్చింది ప్రభుత్వ ఆదేశఫలితంగా ఈవిధంగా ప్రజల ఆహారము "అర్ధాన్న చతుర్మధ్య"మౌతున్నది.

యుద్ధకాలములో యేర్పడిన ఆహారక్షామమును తలదన్నే దుర్భర కాటకము అచిరకాలములో అవరించబోతున్నది.

ద్వితీయ ప్రపంచసంగ్రామ మారంభమైననాటి నుండి, "అధికాహారోత్పత్తి" చేయండి అని మాటలప్రచారం జరిగిందేగాని, అధికాహారోత్ప త్తికవసరమైన పరిస్థితులు కల్పింపబడనందున, ప్రజలలో వుత్సాహం కల్గించలేనందున కాగితం మీదమాత్రం అధికాహారోత్పత్తి జరిగిందేమో గాని, పొలములలోఏమాత్రం పంటపెంపొందలేదు. అధికాహారోత్పత్తి విజయమునకు అవలంబించ వలసిన అత్యవసరపద్యలగురించి, మేము అనేక పర్యాయములు ప్రభుత్వమును హెచ్చరించినామే గాని, మా హెచ్చరికలన్నియు "చెవిటికి శంఖా దినట్లయినవి"

ప్రభుత్వాధికారుల అశ్రద్ధవలన, దూరదృష్టి లేమివలన దేశం మహా దుర్భర క్షామమునకు గురికాబోతున్నది.

అంతా మునిగిపోయి వచ్చినతర్వాత ఉగ్ర రూపందాల్చబోతున్న యీసమయంలో వైస్రాయి పేవెలు గాంధిజీ, ఆజాద్‌లతోను యితర రాజ కీయ నాయకులతోను సంభాషించినంతమాత్ర మున ఏమిఫలం? ప్రజాప్రతినిధులకు బాధ్యత వహించే సర్వతంత్ర స్వతంత్ర ప్రజా ప్రభు త్వము నేర్పరచుటే తారకము.

కాని రెండుశతాబ్దముల అర్థికదోపిడితో బలిసి, బరువెక్కిన సామ్రాజ్యవాదము, ఈ 'వ్యాధి'కి 'రాజకీయ గరళము' ప్రయోగమను రాజవైద్య మున కొప్పగించునా?

చేతగాని, అసమర్థులైన నిరంకుశ అధికార బలముపై ఒక్కక్షణమైన ఆధారపడక, లంచ గొండీలు, దొంగమార్కెటు వ్యాపారుల పాలిటి కాలరుద్రులైన నెహ్రూలాంటి జాతీయనాయకుల, వారిఅనుచరుల చేతిలో సంపూర్ణఅధికారంవుంచక ఏపాటి జాగుచేసినా, "క్షామదేవత విలయ నృత్య ము"నాహ్వానించిన పాపము నేటి ప్రభుత్వముకు సంక్రమించునని హెచ్చరిస్తూ, ఏకైక ప్రజా నాయకుడు గాంధిజీ ప్రజలకు చేసిన హితోప దేశమును ఈక్రింద ఉల్లేఖిస్తున్నాం.

"మన విశాలదేశంలోని వర్తకులూ అధి కారులు నిజాయితీగా పనిచేస్తే ఇతరదేశ సహాయంలేకనే కష్టాలగడవగలం. ఆహా రపదార్థాలనుఅమ్మేవారు, గుడ్డలనుఅమ్మే వారూ నిల్వచేయరాదు. అన్ని వ్యవసాయ భూముల్లోను ఆహారం, పంటలు పండిం చాలి. పూలతోటల్లోకూడా ఆహారధాన్యం పండించాలి. యుద్ధ సమయంలో ఇలా చేశారు. ఇది అంతకన్నా కష్టసమయం, ఇప్పుడున్నధాన్యాన్ని మనం పొదుపుగా వాడుకోవాలి. విందులూ, ఉత్సవాలూ మానివెయ్యాలి.........గుడ్డల కరువున్నది నాటకం. ప్రభుత్వమూ, మిల్లుయజమా నులూ నిజాయితీతో సమ్మకంగా పనిచేస్తే గుడ్డకరువుండదు. మనకు కావలసినంత పత్తిఉంది. పనిలేని చేతులున్నవి. నైపు ణ్యం ఉన్నది"

ఈ ఆదేశాన్ని భారతప్రజానీకము పరిశీలించి ప్రజలను యీ కాటకమునుండి ఉద్ధరింతురుగాక.

గోపాలు రెడ్డిగారి సంచారకార్యక్రమం

ఈ 20 తేదినుండి 26 తేదివరకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యీక్రిందివిధముగ పర్యటనమొన ర్తురు. ప్రస్తుత ఆహార పరిస్థితిసిగూర్చి నివేదికను తయారుచేసి అధికారవర్గములో సంప్రదించి తగు ఏర్పాట్లుచేయుటకు కృషిచేతురు. ఆయాగ్రామ కాం గ్రెసుసంఘాలు, రైతుకాంగ్రెస్‌సంఘాలు, తగువిధ రములు సేకరించి తోడ్పడప్రార్థన.

కావలితాలూకా

20-2-46 కడమూతగ, ముంగమూరు, గౌరవరం, మునునూరు, చింతలపాలెం, కొత్తపల్లి, రాత్రికి కావలి.

21-2-46 రుద్రకోట, సర్వాయపాలెం, తుమ్మల పెంట, తాళ్లపాలెం, బుడంగుంట, జమ్మల పాలెం, ఆలదంకి, గట్టుపల్లి, రాత్రికి చింతలపాలెం.

22-2-57 అన్నవరం, చినక్రాక, అగ్రహారం, బ్రాహ్మణక్రాక, అయ్యవరెడ్డిపాలెం, పోలంపాడు, కుడుమలదిన్నెపాడు, చిన అన్నలూరు, ఆదిమూర్తిపురం, కొండా పురం,

ఉదయగిరితాలూకా

రాత్రికి కలిగిరి.

23-2-46 వింజమూరు,

24-2-46 ఉదయగిరితాలూకా

25-2-46 మధ్యాహ్నం 10 గంటల వరకూగూడా ఉదయగిరితాలూకా.

తిరిగి కావలితాలూకా

25-2-46 మధ్యాహ్నం కొడవలూరు, గుడ్ల దొన, పోతవరప్పాడు, కొత్తపేట, రాత్రికి దావదల.

26-2-46 తాళ్లూరు, చిట్రగుంట, సా॥ 2 గం॥కు కావలి.

పెండెం వెంకటేశ్వర్లు,
కావలితాలూకా కాంగ్రెస్.

ఆత్మకూరుతాలూకాలో కాంగ్రెసుప్రబోధం

శ్రీ చింతంపల్లె చెన్నకృష్ణయ్య, చిరవు సుబ్బ రామయ్య, పూరిబిండి పోలిరెడ్డిగార్లు కలువాయి కుల్లూరు, కామిరెడ్డిపాడు, యంగవల్లె, పహామ లూరు, ఆత్మకూరు, వాసిలి, చేజర్ల, యర్లపల్లి, చిర మన, కాటిపర్తి, చిరుపూరు గ్రామాలలో జాతీయ పతాకోత్సవములుజరిపి, కాంగ్రెస్‌ప్రబోధంచేశారు.

"ఈగ్రామంలో పంట పగటున నాలుగుమాసా లకు చాలదు. పశువులకు మేతలేదు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి" అని వారు తెల్పుతున్నారు.

కడపటి వార్తలు

ఈవారం కలకత్తాలో చెలరేగిన కల్లోలంలో 41 మంది మరణించారు. ఐదు వందలమందికిదెబ్బలు తగిలాయి.

★

కరువు విషయమై, గాంధీజీని పూనాలో 20 తేది వైస్రాయి కలుసుకుంటారా?

నాటకాల పురాణం

చంద్రగుప్త

ఒంగోలువారి చంద్రగుప్త:—రచన బాగుంది. రంగాలు పొట్టివి కావడంవల్ల ఎంతవరుగెత్తినా రక్తి అందలేదు. వేషధారణలో ప్రత్యేకశ్రద్ధ అగుపిం చింది. పద్యాలులేకుంటే బాగుండదేమో అని పెట్టు కున్నట్లుంది రాశినుడికి ఆ పద్యాలేగనక లేకుంటే యింకా రాణించేవాడు. చాణక్యుడు, రాశినుడు అతి పమర్థవంతంగా నటించి పేరాన్ ఆదిపించుకున్నారు. చాణక్యుడు ఒకటి రెండుపద్యాలను గద్యాలుగా నమిలి వేయడం మెచ్చుకోతగిందే, ఇక సెల్యూకస్ చంద్ర గుప్తులు వేషాలు బాగానేవున్నవి. నందుకు వెనక్కాని దివాడు. ఆడతారలకు ఇంక కొంచెం ఒడ్డిక ఉంటే బాగుండునేమో? కొన్ని దీర్ఘ సమాసాలు కొందరు పాత్రవారికి నోటబట్టక పక్కిరి బిక్కిరి అయినారు. ఈ నాటకకర్త, వెంకట్రాయశాస్త్రిగారి మాదిరి 'నాటకముకు తప్పు గమంబు గదవినారు, అందువల్ల కవిహృదయం కనపడుతుంటినది. మొత్తానికి నాటకం విజయభేరి మ్రోగించింది. నాదీసీసుగూడా బాగుం ది. కాఫీ ముఖ్యంగా చూడవలసినవారు, ఆదరించ తగినవారు ప్రేక్షకులలో కనిపించకపోవడం విచార కరం.

ఆడ రౌడి

శివకంజాయి, బి. ఏ. అని ప్రకటించారు. జవర చిరగబడ్డది. బి. ఏ. నిర్వచనం బెస్టు ఆక్టర్ అని యట, ప్రేక్షకులు దాన్ని క్యారక్టరుక్రింద జమ కట్టారు అర్ధాన్నపు ఏర్పాట్లు- అనర్థ ప్రదర్శనం! ఛీ ఛీ!!

కలెక్టరు ప్రకటనలు

నెల్లూరు కోవూరు తాలూకాల సరిహద్దులదాటి బయటకు బియ్యం రవాణాగాకుండా చూడుటకుగాను, 14 ప్రదేశాలలో 58 గురు చౌకిదారులను కలెక్టరు నియమించారు. స్పెషల్ డిప్యూటి తహసీల్దారు, స్టాటిస్టికల్ అసిస్టెంటుగారలను గిడ్డంగులు తనిఖీచేసి రికార్డుతనిఖీ చేయుటకు అధికారమివ్వబడెను.

• • •

స్పెషల్ ధాన్యసేకరణ తహశీల్దార్లుగ యిదర్కి దిలో ఉన్నది డిప్యూటితహసీల్దారు, స్టాటిస్టికల్‌అసి స్టెంటు, స్పెషల్ రివిన్యూ యిన్‌స్పెక్టర్లున్ను, గూ డూరు సబ్‌కలెక్టరు, నెల్లూరు, కావలి, కందుకూరు డిప్యూటి కలెక్టరులున్ను, పై చెప్పిన తాసీల్దారు, డిప్యూటి తాసిల్దారులున్ను, పైనచెప్పకున్న ప్రత్యే కోద్యోగులకున్ను ఈక్రింది అధికారములివ్వబడెను.

గిడ్డంగులు తనిఖీచేసి స్టాకు అకౌంట్లు స్వాధీన పరచుకొనుటకున్ను, బండ్లను, రవాణాను నిలుపుదల చేయుటకున్ను అధికారముగలదు.

బియ్యం ఎగుమతిచేయరాదు

నెల్లూరు, కోవూరుతాలూకాల రైతుల పెయ్యి మందికిపైగా శ్రీ వంగల్లుకోదండరామరెడ్డిగారి అధ్య క్షతన, 10 తేది జిల్లాసెంట్రల్‌బ్యాంక్ ఆవరణంలో సమావేశమై, "జిల్లాలో కరువు పరిస్థితులేర్పడు చున్నందున జిల్లానుండి బయటకు బియ్యం ఎగుమ తిచేయరాదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించిరి.

నెల్లూరు వినాయకలో 14-2-46 నుండి
బాంబేటాకీస్‌వారి హిందీచిత్రం
కిస్మత్
(Kismet - A brand new print)
★ అశోక్‌కుమార్ ★ ముంతాజ్ శాంతి
మొదటివారం స్త్రీలకు ప్రత్యేకస్థలంలేదండో!

నెల్లూరు ముచ్చట్లు

కరువు

జిల్లాపరిస్థితులు దారుణముగానున్నవి. యీ జిల్లా నుండిఒక్కగింజైనా బైటకుపోకుండాచేసి, బైటనుండి గట్టిగింజలు దిగుమతిచేస్తే తప్ప ప్రజలుచాలామంది చూచుతేక చస్తారు. పరిస్థితులు యింత అధ్వాన్నంగా వుంటే యీనాడుగూడ బియ్యంయింకా యితరచోట్లకు ఎగుమతి ఔతున్నదంటే అధికారులు ఎంతటి వ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారో చూడండి.

ప్రజలు రూనకొంతరాగాల బద్ధులయ్యేట్లు గగ్గోలు పెట్టి ముందు బియ్యంఎగుమతిఆపి. యింకా అవసర ధాన్యాన్ని బైటనుండి రప్పించుకోవాలె.

ఎలెక్షన్

ఆంధ్రా పార్లమెంటరీబోర్డువారి సెలెక్షన్ సవ్యంగా వున్నదని చెప్పడంలేదుగాని ఒకనిర్ణయం అయిన తర్వాత క్రమశిక్షణకు బద్ధపడవద్దా? అక్రమం జరిగిందనుకున్నవారు సవ్యమైన పంథాలో నడవాలెగాని ఎదురుతిరగడం యేమీ భావ్యంగాలేదు. సెంట్రల్ పార్లమెంటరీబోర్డుకు అపీలుచేయడం, పరిస్థితులు ఎరుకపరచడం, వారి తీర్మానానికి బద్ధపడడం కాంగ్రెసువారు. గాంధీశిష్యులు. త్యాగధనులు అనుకున్నవారి లక్షణం–హనుమారెడ్డి, లక్ష్మయ్యగారల చర్యలు ఏమాత్రం బాగాలేవు. కాంగ్రెసు అభ్యర్థులమీద పోటీ పేయించడానికి అందరిచుట్టూ తిరుగుతున్నారు. ప్రతి మాటలున్నారు, బహిరంగంగా ప్రచారంచేస్తున్నారు. గోపాలరెడ్డిగారిమీద పోటీచేస్తున్న అక్కిరాజును ప్రోత్సహిస్తున్నారు. మాటి మాటికి అయినచుట్టు తిరుగుతున్నారు. గూడూరుడివిజన్ కాంగ్రేసు అభ్యర్థికి మరొకర్ని పోటీవేయించమని వెంకటగిరివారితో హనుమారెడ్డి చెప్పినాడు. గోపాలరెడ్డిగారికి పోటీగా అక్కిరాజును తాము వేయిస్తున్నామని లక్ష్మయ్యగారు యితరులతో చెప్పినాడు. ఎవ్వరూ వేయకపోతే గోపాలరెడ్డిగారికి పోటీ తానేవేస్తానని హనుమారెడ్డి బ్రాంచిరోడ్డులో ప్రచారంచేశాడు. ఇవన్నీ చేయరాని పనులు. యిన్నిసంవత్సరాలు సేవచేశాము, త్యాగం చేశాము అనేవాళ్లు చేయవలసిన పనులేనాయివి?

కాంగ్రేసువాదులారా! గతం గతః. జరిగింది మరచిపోండి. యికనైనా అందరూ ఒకచోటికిచేరి కార్యోన్ముఖులుకండి. కమ్యూనిస్టులు, ఇతరవ్యక్తులు, మనలో చీలికలకు ఎదురుచూస్తుంటారు. వారికి సందివ్వవద్దు. శాసనసభ్యత్వానికి యింతపోట్లాటా? ఉద్యోగసమయమొచ్చినప్పుడుగాని నిజమైన కాంగ్రేసువాదుల తత్వం బైటబడదు. కమ్యూనిస్టుపార్టీ వార్ని చూచి నేర్చుకోండి. జి. సి. కొండయ్యను పెద్దకుంటా బలరామిరెడ్డిని పెట్టినందుకు కొండయ్యగాని, వారిపక్షీయులుగాని బ్రాంచిరోడ్డులో భాగోతమాడారా? యీలాటి చర్యలతో ఎంతపెద్దవ్యక్తి అయినా గర్హపరకకంఠే ఫేలమైపోతాడు. జరిగింది మరచిపోయి, ఏకమతంగా-ఏకకుటుంబంగా కార్యోన్ముఖులుకండి.

జిల్లా కాంగ్రేసు కార్యదర్శిగారి కొరమనివి:— నెల్లూరుడివిజన్లో కమ్యూనిస్టు అభ్యర్థినిపెట్టి ఆపకుండావారు మాసాల తరబడిగా ప్రతిపల్లెలో ప్రచారం చేస్తున్నారు. బుర్రకథ వాయిస్తున్నారు. ఏదీ నీ ప్రచారం? ఏదీ నీ అవగింజంతకృషి? జీతం మీద ఇద్దరు ప్రచారకులను ఏర్పరచారటనే. ఏరీ ఆ ప్రచారకులు? ఎక్కడ ఆ ప్రచారం? అఖరుకు టవునులోనైనా ఒక్కపాటజరిగిందా? చివరకు నీవుచేసిన కాంగ్రెస్ సేవంతా కాంగ్రేసును ఎదిర్చబూనుకొనే తిప్పగణాన్ని తయారుచేయడంగా పరిణమించింది.

ఇంతటనైనా కళ్లు తుడుంకొని, వెనక ముందులు ఆలోచించుకొని, కాంగ్రేసు ఔన్నత్యాన్ని, గాంధి మహాత్ముని నాయకత్వాన్ని గమనించి ఆయినా కార్యక్రమానికి పూనుకొనమని కోరుచున్నాము.

* * *

మంగళగిరిలో 14 తేదిన బొమ్మా శేషురెడ్డిగారి అధ్వర్యాన జరిగిన కాంగ్రేసు పర్యటనకు నెల్లూరునుండి 20 మంది దాకా పోయినారట.

* * *

ఏ. అక్కిరాజుగారు (వ్రాత్రిపేరు అక్కిరాజు అంజనేయులుగారు) కావలి డివిజన్ మీద కాంగ్రెస్ కు పోటీవేస్తున్నారు. వీరి అభ్యర్థులకు పందా పట్టేవరటి నెల్లూర్లో పందారంచేస్తున్నది. అందరు పెద్దవాళ్ల చుట్టూ తిరుగుతున్నారుగాని ఏ పెద్దవారూ ప్రోత్సాహకరంగా మాట్లాడినట్లులేరు. శివరామయ్య వంటు లుగూడా నిరుత్సాహ పరిచారేగాని ప్రోత్సహించలేదంటారు. బ్రాంచిరోడ్డు ప్రచారమంతా హంబక్. జస్టిను పార్టీవారి ప్రోత్సాహం మరీ వుండలేదు. చిన్న వ్యక్తులు, ఈర్ష్యాసూయాపరులు, కుంతత్వవాదులు తప్పకారి బొందిన నిరాశాపరులు యీలాటివారి సహాయముంటే ఉండవచ్చు.

అక్కిరాజు ఏ రాజకీయపక్షానికి చెందినవారు కాదు. గెలవదు సరిగదా డిపాజిట్టైనా మిగుల్తుందా? ఆనాందప్పుడు కాంగ్రేసుకు వ్యతిరేకంగా ఒక బొమ్మ లాట ఆడడంవల్ల ఏమిలాభం? అసవా గెలుస్తాడని గూడ అనుకో. తనకు పక్షమనేదిలేక ఒక్కడూ ఏమిచేస్తాడుచెప్పండి? కావున వారిని ప్రోత్సహించి పెట్టేడబ్బుగాని, కృషిగాని నిరర్థకమైనప్పుడు యీ వ్యక్తికి సాయపడి ఏమిలాభం?

అక్కిరాజుగారికిగూడామా మనవి. కాంగ్రేసును ధిక్కరించి నామనే మనతకంటే తమ పోటీవల్ల తమకుగాని ప్రజకుగాని, ఏ మాత్రం లాభంలేదని మా యభిప్రాయం. ఏమన్నా చేయగలిగేదుంటే ఆ చాలాకాల్లో సంచరించి యీ కరువు కాలంలో ప్రజలకింత సేవచేయరాదా? మీరు కాంగ్రేసుతో పోటీచేయడం ముమ్మాటికి తగని పని అని, మానుకొని స్వాతంత్ర్యకృషికి దోహదమివ్వమని మా ప్రార్థన.

* * *

దంతవైద్యులు మోహనరావుగారి "ఆంధ్ర దంత చికిత్సాలయ" ప్రారంభోత్సవం బ్రాంచిరోడ్డు 'సావర్కార్ భవనం'పై జిల్లాడాక్టరుగారిచే 14 తేదీ జరుపబడెను. వైద్యులు పెద్దలు ఆశీర్వదించిరి.

అవీ-ఇవీ

అయ్యవారిమాటమీద క్లాసులేదని మహోత్సవం నాడురాని 38 మందివిద్యార్థులమీద ప్రిన్సిపాల్ గారు అపరాధాలు విధించడం అంతబాగాలేదు. ఈ ధాన్యం సమ్మెదాకా తీసుకరావలెనా?

* * *

శ్రీ పండిత "సోముల" అప్పారావుగారి పురాణ కాలక్షేపం ప్రతి సాయంకాలం పురమందిరాన జరుగుచున్నది. భాగవతము-దశమస్కంధము ప్రస్తుత కాలక్షేపము.

* * *

పెద్దల ఆశీర్వాదంతో 14 తేది మూలపేటలో వర్ణాంతర వంస్కారణవివాహం జరిగింది. వరుడు ఆల్గారుడికారి సారాని రంగసామి, వధువు బ్రాహ్మణవితం—వ్యాక్సినేటరు వరలక్ష్మమ్మ. పౌరోహిత్యం అర్యసమాజిస్టు విశ్వబ్రాహ్మణ సుబ్రహ్మణ్యాచార్యులు.

* * *

ఆరణికందప్పమేస్త్రీపత్రానికి సంబంధించిన వివాయకవిధిమహోత్సవము కొడవర్థయకాలము తీరిపోతున్నదనీ, యిక ముందుకారానికి కొలయాలము తేని బహిరంగపరచి అందరికి తెలిపేద్దా యాలం పేయవలసిందనీ ఒకరు ప్రశ్నించుకొంటూ మాకు వ్రాస్తున్నారు.

* * *

టపుకాలో పప్పయితేనే కన్లైట్ల పర్వి వచ్చిని. హోల్ సేల్ స్టాకుదిపోలో మూలవ యెందుకన్లైటుంటే అవి వారు అమ్ముకోవడమున్నూ, చిల్లర కొట్లవారి నెత్తిన వర్ఫిస్ట్లైటు కొట్టి పితలను ఏడిపించడమున్నూ యేమి న్యాయమండీ?

మనరాష్ట్రంలో ఎన్నికలు

అసెంబ్లీ (జనరల్) నామినేషన్లు-మార్చి 1. నామినేషన్ల పరిశీలన మార్చి 4. ఎన్నికలు మార్చి 18-25 తేదులమధ్య. ఓట్లలెక్కింపు మార్చి 28-29 తేదులందు.

కౌన్సిల్: నామినేషన్లు ఫిబ్రవరి22. పరిశీలన ఫిబ్రవరి 25. పోలింగు మార్చి 18-28. ఓట్లలెక్కింపు. మార్చి 28నుండి 29.

మహమ్మదీయ, క్రైస్తవ నియోజకవర్గాలలో ఎన్నికలు మార్చి 18-23 తేదులమధ్య. ఓట్లలెక్కింపు మార్చి 28 28 తేదులమధ్య.

నేడే నెల్లూరు క్రొత్తహాలులో మాయామచ్ఛీంద్ర (తెలుగు)

తిన్నాంటలు—
మాలతి
మంగళం
జోషి
కల్యాణి
సుందరమ్మ
కమల
రాజేశ్వరి
—మరిన్నీ



ఆర్గంతి—
కృష్ణమూర్తి
గౌరీపతిశాస్త్రి
సదాశివరావు
సుబ్బారావు
శివరాం
విశ్వనాథం
గండికోట
—యింకా

ఐదోవారం
బెజవాడ | కాకినాడ
రాజమండ్రి | తెనాలి

త్వరలో
విజయనగరం | కర్నూలు
మచిలీపట్నం | తదితర....

ఆంధ్ర — డిస్ట్రిబ్యూటర్లు — దత్తమండలాలకు
ఫేమస్ ఫిలింసు సర్క్యూట్ - నెల్లూరు.

ఆరోవారం ★

వాహినీ నిర్మాణ

స్వర్గసీమ

నెల్లూరు — వినాయక

బెజవాడ —	సరస్వతి	గుంటూరు —	సరస్వతి
రాజమండ్రి —	మినర్వా	మచిలీపట్నం —	మినర్వా
కాకినాడ —	మెజస్టిక్	కర్నూలు —	వి. ఆర్.
విజయనగరం —	సృష్టి	సికందరాబాద్ —	చిత్ర

ఇతర కేంద్రాలలో విడుదలకు నిరీక్షించండి.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్లీప్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియనైనవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

వీటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరములు, బుతుశూల, బుతుబద్ధము, నడుమునొప్పి, చిర్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి బాగుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు—నెల్లూరు.

కల్పాశ్రమము - నెల్లూరు



మహా త్రిఫలాది తైలము

రక్తపోటు, నిద్రాభంగము, శిరోభ్రమ, మనోదౌర్బల్యములకు

స్టాకిస్టు:— సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,

ట్రంకురోడ్డు — నెల్లూరు.


శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

(చింతలూరువారి)

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.

బయోటోనా



మీ బిడ్డల ఆరోగ్యము, బలము నభివృద్ధిచేయుటకు యిది మంచి టానిక్. మంచి వలువరున చేర్చి బిడ్డలు చురుకుగానుందురు.

రాయ్ & కో., బొంబాయి 2.

ROY & CO BOMBAY 2

* మూర్తి స్టోరు *

ట్రంకురోడ్డు : : నెల్లూరు

★

మావద్ద నాగరికమైన అన్ని రకముల మిల్లు, నేతబట్టలు గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.

రాపూరు తాలూకా మహాజనసభ.
17-వ తేది రాపూరులో

అధ్యక్షులు .... బెజవాడ గోపాలురెడ్డిగారు

ప్రారంభకులు ... బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు

జెండా ప్రతిష్ఠాపకులు- ఎ. సి. సుబ్బారెడ్డిగారు

17—2—46 తేదిన రాపూరులో శ్రీ బెజవాడ గోపాలురెడ్డిగారి అధ్యక్షతను సాయంత్రం 3 గంటలకు తాలూకా మహాజనసభ జరుగును. ముఖ్యముగ కరువు, ఆహారపదార్థాలకొరత, నీటిపారుదల యిబ్బందులు, పశుగ్రాసము, ఆడవుల యిబ్బందులు, మొదలయిన కష్టల సమస్యలనుగూర్చి చర్చించుకోవలసియున్నది. గాన తాలూకాలోని అన్నిప్రాంతాలనుండి రైతులు రావలసినదిగ కోరుచున్నాము.

ఆరాత్రి కాంగ్రెసు చరిత్రకథాహాత చెప్పబడును.

పిరాయి తాలూకాలనుండి వచ్చువారికిమాత్రం భోజనసదుపాయాలుండును.

—ఆహ్వానసంఘం.

పల్లెటూళ్లు

మైపాడు స్టోరు

చక్కెరకు రెండిలోటుగుల పోటీబెట్టి అమ్మించుచున్నారు. చక్కెర వగైరాలకు పోటీ పెట్టకూడదని కలెక్టరుకు శర్తువున్నా దాన్ని ధిక్కరిస్తున్నారు. అధికారులు జోక్యంపుచ్చుకోవాలె.

—యస్. వి. యన్. ప్రేర్.

విండుమూరు పోస్టుమాస్టరు

మధురమీనాడే హరిజనులను ఆదరిస్తుండే మా పోస్టుమాస్టరు కాట్టి, కవరునువచ్చిన హరిజనులను గూడా 'నన్నంటకు నామాలకాకి' అని దూరంజేస్తున్నారు. వీరికింకా లోకంకనవడ్డటులేదుపాపం!

—హరిజనుడు.

తాటిపర్తి కమ్యూనిస్టుకథలు

3 తేది కమ్యూనిస్టుల ఉపన్యాసంలో జవహర్‌లాల్ బ్లాక్‌మార్కెట్టుదారులవద్ద లంచం తీసుకున్నాడని. పటేల్ బొంబాయి కోటీశ్వరుల ఏజెంటనీ రోవ ఆపామరకారిలనీ, రంగా రైతులపక్కచేరి ధరపెంచే కృషిచేస్తున్నాడనీ నాయకులనంతా దూషించిరి. అది వినలేక పల్లెలోగల్పారేగినవి. దక్షిపాటిగాయా! వీపెం దుకయా యీయవకాశం కల్గిస్తున్నావు! —ఒ. వి.

సింగరాయకొండ

దేవస్థానం ఆ శ్రీ కర్తంనోచుడుగుకుగా మాట్లాడుతున్నాదే ఆయన్ను కొంచెం అదుపులో బెట్టరాదా యగ్జిక్యూటివ్ ఆఫీసరుగారూ! —ఒకరు.

మహిమలూరు రోడ్డు

వేసిన మట్టిరోడ్డుగూడా చెరువుతెగిన మొల్లవకు కొట్టుకపోయి గండిబడ్డది. జిల్లాబోర్డు అనుగ్రహించవలని ప్రార్థన. —గుండ్రా వెంకటసుబ్బారెడ్డి.

పొదిలి

వైశ్యకవి గద్దె సత్యనారాయణగుప్తగారికి స్థానిక వైశ్యప్రముఖులు రు 168 లు సమర్పించిరి. గుప్తగారు వానవికన్యకను చక్కగవరిచి వినిపించిరి.

—మల్లికార్జునరావు.

ఆత్మకూరు

జవీవ వర్తకుల సంఘాన్ని స్థాపించారు. వాళ్ళాలి కార్యదర్శి మద్దాళి పిచ్చయ్యగారు. పంచాయితీవంశ వద్యురుగా చిన్ని వెంకటకృష్ణయ్యగారి నెన్నుకొనిరి. —ఒ. వి.

సూళూరుపేట

ఎక్సైజ్ ఆఫీసరువచ్చి గుడ్డల కోటా పంపిణీకి 8 గురు కమిటీగా నియమించిరి. వీరివలన యీనెల పంపిణీ సక్రమంగా నడిచింది.

31 రాత్రి తాలూకా ఆఫీసు ఆవరణలో పెట్రోలు పోస్తుండగా ప్రమాదవశాత్తు ఒక లారీ తగులబడ్డది. అక్కడవున్న పెట్రోలుపీపాలే అంటుకొనివుంటే తాలూకా ఆఫీసు ఏమైయుండునో!

3 తేది జిల్లాను వీడిపోయిన వర్కిన కలెక్టరుకు అధికార్లతోటి, మా కాళంగిగారుగూడ ఒక సలాము గొట్టిరి.

పోలీసు రాజేశ్వరయ్య ప్రస్తుతుడు జనీలంగళ్ల మీద నవారీచేస్తున్నారు.

జనీ సూపర్వైజు ఆఫీసరులో, సిఫార్సుదారులో

రాపూరు తాలూకాలో కరువు

*

రాపూరు తాలూకాలో రాపూరు, కద్దవరం, చెరే పల్లి, మద్దెపూడి, పోలేగుంట, గిలకపాడు, చిగురుగుంట, నెల్లెపల్లి, గుండవోలు, ఆకిలవల్స, యేపూరు, గుండూరుపల్లె, కాదాయపాళెం ఆయూరుపల్లె, తాలిపల్లె, కానాయపాళెం, పోతూరుపల్లె, బొజ్జనపల్లె రేగడిపల్లె, తూమాయి, వెలిగోను, తాటిపర్తి, కంబాలపల్లె, వెంట్లూరు, యెరిగుంటపల్లె, పేదంరాజ పల్లె, చికవోలు, రేగలపల్లి, లింగసపాళెం, రాగదుంపూటుకూరు, రాజపాళెం, జోగిపల్లె, తూపిర్ల, చలిచేడు, తల్లూరు, గ్రద్దలూరు, పసపారెడ్డిపల్లె, తూర్పుపూండ్ల, సైదాపురం, పాలూరు, అనంతమడుగు, కొత్తపల్లి, క్రిష్ణారెడ్డిపల్లె తోడాం, కోమటగుంటరాజపాళెం, దొంతరాజపాళెం, పూట్లపాళెం, తోకంచి, పెరంకొండ, వానరిపల్లె, కేసరినేనిపల్లె, చింతలాత్మకూరు, గర్లెపుంట, పెనుబర్తి, గోనపల్లె, తిరుమంపాడు, వెల్లూను, కొలవనేనిపల్లె, వెలుగొట్లపల్లె, మద్దెమర్ల దొరుగుపాడు, నాగచేటూరు, యేటూరు, పాలూరు, గొల్లపల్లె, గోసారము, నవటపల్లె, పెదపర్తి, మర్రిపల్లె, వల్లపూడి, గొల్లపాళెం, రాజవోలుపాళెం, పకంగారిపల్లె, లింగారెడ్డిపల్లె, దేవరలేరూరు, కద్దుమూడిపల్లె, పాలపర్లపాడు, మర్యాద, తొరేడు, చేటగొర్ల, చిరదవోలు, పార్లపల్లి, చిరదవోలు, చెర్లోపల్లి, అయ్యగారిపాళెం, లింగంపల్లె, చిక్కాపాళెం, ఆర్తూర్తి, కనుపర్తి, మొగల్లూరు, గ్రద్దలూరు, ఆనూరుపల్లె, మలచేడు, చాదలాపురం, అనంతమడుగు, గంగదేవిపల్లె, తిప్పిరెడ్డిపల్లె, దావనపల్లె మొదలగు గ్రామాదులలో జొన్న వేసినారు. కొన్నిగ్రామాదులలో నెలల వెనుక ఒకపదునువర్షం పడివుండిన మంచి పంట పలించియుండేదే. కాని యిప్పటికి కొంచెం వర్షం కురిసినయెడల కొన్నిగ్రామాదులలో నష్టమయినప్పటికీ మిన్నాతిక గ్రామాదులలో ఫలించును. కాని వర్షములులేనందున అర్ధపంటకూడాపలించదు. కొన్ని గ్రామాదులలో బొత్తుగానశించును. మాగాణిభూమిలో వరి, రాగి పైర్లు వర్షములేకుంటే పలించవు. వరి ఈ తాలూకాలో మిన్నాతిక గ్రామాదులలో వేయబడినవి. కొంత పైర్లు తెగుళ్లవల్లనున్నూ, కొన్ని పైర్లు నీరులేకయున్నూ, నశింపుఅయినవి. మాగాణిలోయుండే రాగికూడా అంతే! కొన్నిగ్రామాదులలో రాగి నార్లు పోశియున్నారు. తోటలలోయుండే మిర్చి, రాగి ఫలించును. ఈతాలూకాలో పైర్లవివరం చాలాచిత్రముగా యున్నది.

పశువులకుపిమాత్రం మేతదొరుకక ఈ తాలూకాలో అన్ని గ్రామాదులలో చాలాకష్టముగా యున్నది. రాపూరు గ్రామాదులలో బియ్యం నష్టయి చాలినంత కావడంలేదు. ప్రజలు చాలా అల్లాడుచున్నారు. తాలూకాలో యితరగ్రామాదులలో రాపూర్లోవున్నంత మాత్రమునూడా లేదు, ——

మింగుతున్నారు. అదీ యెక్కడవారలైతే పరవాలేదు. పైల తాలూకాలకుగూడా సిఫారసా! ఉదాహరణకు- కోవూరు కె. వీర్రాఘవులురెడ్డిగారికి T.C.O సిఫార్సుమీద ఒక రాను స్లాగ్నో, 4, 5 జతలు స్లాగ్నో పంచడు పోయినవి. ఈ విధంగా పోసుగు పోసుగు చేతుంనాస్ల కాజేస్తుంటే యిక మాగతో!

—ఒ. వి.

నాటకాలద్వారా దేశసేవ

తెలుగు నాటకాలకోగతిహీనలవుతున్నవి అని ప్రతి ఒకరూ అంటూంటారు. కారణం అడిగితే ఎన్నో చెప్తారు. మంచినాటకాలువ్రాసే కవులులేరని నటులు. నటులులేరని కవులు, ఇద్దరూ కలిసి చూసే ప్రేక్షకులులేరని అంటారు. కానీ ఈమధ్య తేలినసత్యం ఏమిటంటే అందరూవున్నారు. అన్నీవున్నాయి. అల్లావినోల్లోకనిష్కంఠ. మంచినాటకసమాజం కావాలి అని. ఇదీ నిజమేనేమో! మద్రాసులాని కొందరునాటకసమాజాలను మంచిపూనాదులమీద నిర్మించి నడప టానికి యత్నిస్తున్నారు. ఇదిమాత్రం ఏమంత శేరి కైనవనా! పదిమందిపిలిచి నేనుచెప్పేటట్లా మీరు పని పరుండండిఅంటే అయ్యేదేనా! వున్నా వారికి ఈసమాజంవల్ల కలిగేలాభంఏమిటి? యీప్రశ్నలు రాకపోవు. కనుక సహృదయులు, పరనులు, ధన వన్తులం, స్వార్థరహితులైన ప్రయోక్త అవసరం. అప్పుడే సమాజం సవ్యంగాసాగే అవకాశంవుంది.

బెంగాల్, కలకత్తా, బొంబై, తదితర ప్రాంతాలలో కొందరు నవీన పద్ధతులమీద సమాజాలను స్థాపించి నడుపుతూ కళాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఇండియా పీపుల్సుథియేటర్‌వారూ చాలాకృషిచేస్తూ మార్గదర్శకులయ్యారు. మనకూ అలాంటిసంస్థ కావాల్సిన అవసరం ఎంతైనావుంది. మన రమణారెడ్డి [illegible] లీసంస్థను నెలకొల్పాలని కృషిచేస్తున్నారు. కళాభిమానులందరూ తోడ్పడతారని ఆశిస్తున్నాము. శ్రీ రమణారెడ్డిగారు కేవలం కళాభివృద్ధిమాత్రమే గాక, నటులలోనూ, నాటకరంగంలోనూ, సంస్కారం కలగజేసి తద్వారా దేశానికి సేవచేస్తారని ఆశ! దేశంయొక్క విజ్ఞానం, సంస్కారం తెలియటానికి కళసూచిక. కనుక పెద్దలందరు కళను రాచకీయాలతోపాటి సమానప్రాధాన్యంనిచ్చి పోషిస్తారని. నేవి స్తారని నమ్ముతున్నాం.

⁂ చిత్ర జగత్ ⁂

వల్లయ్యగారు గొల్లభామను త్వరలో చల్లముంతతో ఆంధ్రదేశానికి పంపాలని ప్రయత్నిస్తున్నారు

* * *

శరభోజి మహారాజ శాసనసభా యుద్ధరంగంలో వున్నందున త్యాగయ్యగారి విడుదలవిషయం వెన [illegible]కాంది.

* * *

'రాధేయ' దర్శకులు తంగిరాలవారు మొన్ననే పూనానుంచి వచ్చినట్లు వార్త. శ్రీనాథుడు రాధేయుడుగా త్వరలో షూటింగు ప్రారంభం కాబోతూం దట. కానీ పూనాలోకాదు.

* * *

కమలాకోట్నీస్ దాబురావు పాయ్‌తో హాలీవుడ్ వెళ్ళేసూచన లున్నాయి. జెమినీ గేటుకీపరుకూడా హాలీవుడ్ వెళ్లాలని చందాలు పోగుచేస్తున్నాడట.

* * *

ప్రవరాఖ్యుడికి గిరజాలుండవచ్చా అనే ప్రశ్నతో తర్కవితర్కాలలోబడి కొనకి సినిమా వరూధినికి గిరజాలులేకుండే రొమాన్సుపుట్టదని తీర్మానించారట వరూధిని డైరెక్టరు శ్రీ సి వి. రామానందం.

* * *

సూర్యకుమారి ఇన్నాళ్ళకి 'మీనా' అనే చిత్రంలో నటిస్తుందట, దాన ఏదో!

నేతాజీ

పాశ్చాత్యదేశాలలో ఆదేశంకన్న గొప్పవారి జీవిత గాథలన్నీ చిత్రాలుగా తయారుచేసారు. ప్రేక్షకలోకంలో స్వజాతి, స్వదేశం అంటే అభిమానాన్ని, భక్తిని [illegible]త్తించటానికి ఈలాంటి మహామహుల జీవితగా[illegible] చాలావుపకరిస్తవి. మన చలనచిత్ర నిర్మాతలింతవరకు అలాంటిప్రయత్నమే చేయలేదు. ఈమధ్య హరీంద్రనాథ చటోపధ్యాయ 'వివేకానంద' చిత్రంతీస్తారన్నారు ఇప్పుడు క్రొత్తగాస్థాపింపబడిన నేషనల్ థియేటర్సువారు 'నేతాజీ' జీవితగాథను తీయబోతున్నారని వినికిడి. నిజంగా ఇది సంతోషవార్త నేతాజీ చిత్రనిర్మాతలు దేశానికి ఈ చిత్రంద్వారా చేసేసేవవల్ల వారిపేరు అజరామరంగా నిల్చిపోతుంది. తెలుగు చిత్రనిర్మాతలు జగంపంచు పెద్ద [illegible] సంఖ్య పెంచుకొంటూండండి. [illegible]

కాంగ్రెస్ విజయం

కాంగ్రెసు విజయం:- జాతీయనాటకం. కర్త జాస్తి వెంకటనరసయ్యగారు. ధూళిపాళ వెంకట సుబ్రహ్మణ్యముగారు. వెల ఒకరూపాయి. కాంగ్రెస్ పూర్వమచరిత్ర ఇతివృత్తం. 1904 నుండి 1945 వరకు కాంగ్రెసువుద్యమంలో జరిగిన ముఖ్యసంఘటనలు దృశ్యంగా చేయబడ్డవి. కాంగ్రెసు నిర్మాతలు, అభివృద్ధికారకులు, మూలస్తంభాలైన నాయకులందరు పాత్రలు. జాతీయోద్యమ ప్రచారానికి, చక్కగా సహాయపడగలనాటకం. రచన పాటపద్యాని స్వగతాలలోవున్నా బాగుంది. ప్రచారదృష్టితో, జాతీయోద్యమాభిమానంతో చూస్తే నాటకం అభినందనీయమే.

నెల్లూరుజిల్లా రైతుకాంగ్రెసు సర్వసభ్య సమావేశము

జిల్లాలో సంభవించిన దుర్భరక్షామ పరిస్థితులు, యిరిగేషన్ పనులను గురించి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి నాయకత్వమున కలెక్టరు, మద్రాసు ప్రభుత్వము వద్దకు రాయబారం వెళ్లే విషయము చర్చించి నిర్ణయించుటకు 19 తేది పగలు 2 గంటలకు నెల్లూరు పురమందిరమున జిల్లా రైతుకాంగ్రెసు సర్వసభ్య సమావేశము జరుగును. వివిధ తాలూకా మహాసభలు జరుపు విషయంగూడ సమావేశంలో ఆలోచింపవలసి యున్నది. కాన అతిముఖ్యమైన యీ సమావేశమునకు రైతుప్రముఖులుగూడ విచ్చేయ ప్రార్థన.

ఎ. సి. సుబ్బారెడ్డి,
అధ్యక్షులు, నెల్లూరుజిల్లా రైతుకాంగ్రెసు.

కనియంపాడు కరువు

ఉదయగిరితాలూకా కనియంపాడుచుట్టువట్ల గ్రామాలలో జొన్న, పెసర, ఉలవ, రాగి, ఆముదాలే గాక, తోటపైర్లుగూడ పూర్తిగా మాడిపోయినాయి. అధికార్లు శిస్తురిమిషన్ యిచ్చి, ఇతరప్రదేశాలనుండి ఆహారపదార్థాలు దిగుమతిచేయించి, జనాన్ని రక్షించటం అవసరం. —రాచకొండ అచ్చయ్య.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో
E. P. No 47/45 O.S. 131/36
వాదులు: 2, నేరెళ్ళ వెంకటశెట్టి వగైరాలు
ప్రతివాదులు: 1, పోతుల వెంకయ్యనాయుడు వగైరాలు

ఈ నెంబరు 1 వ ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 15-4-46 తేదిన నెల్లూరు జిల్లా కోర్టువద్ద సం మోతు వెంకురామానాయుడుగారి పేర టికిగం Conditional అనుమానమునకు లోబడి యాలం వేయబడును.

షెడ్యూలు: కందుకూరు తాలూకా బ్రిటగుంట గ్రామంలో నె 274 రు పట్టా కోరుమెట్ట సర్వే 873 నెంబరు యి 20-0 ఎకరములు శిస్తు రు 40-0-0 లు

గంధ్రకోట సంజీవరావు, వాదుల-వకీలు.

కావలి డి. ము. కోర్టులో
స్మాలు 399/45
వాదులు: 1, చి. రోశయ్య 2. దాలకోటయ్య కంపెనీ భాగస్తులు.
1. దొగ్గరవు రోశయ్య వగైరా
ప్రతివాదులు: 1. కనివరపు వెంకటసుబ్బారెడ్డి వగైరా

1 కనివరపు వెంకటసుబ్బారెడ్డి 2. యల్లాల రామయ్య 3. కనుమర్లపూడి వెంకటసుబ్బమ్మ	అనేవారికి

యీ నెంబరున వాదులున్నూ లావాదేవి లెంఖాలాకు రు 194-15-7 లు దరిమిల్లా వడ్డీవగైరాలతోటి 1-2 ప్రతివాదులవల్ల వాదులున్నూ 3 వ ప్రతివాదిన్ని రావట్టకొనుటకుగాను దావా తెచ్చియున్నారు. మీకుగల ఆక్షేపణలు మీరు 23-2-46 తేదిన పగలు 10 గంటలకు కోర్టులో తెల్పుకొనవలసినది. —డి. రంగయ్య, వాదుల ప్లీడరు.

స్థిరాస్తి వేలం

కావలి డి. ము. కోర్టులో
S. C. No. 405/44. E. P. No. 171/45.
వాది: యేల్చూరు వెంకట్రామానుజంశెట్టి.
ప్రతివాది: షేకు కొత్రపాటి ఖాజాసాహెబు.

యీక్రింది షెడ్యూలుదాఖలా ప్రతివాదితాలూకు స్థిరాస్తిని కావలి డి. ము. కోర్టు ఎదుట తే 28-2-46 దిన యాలం వేయబోవుచున్నారు.

షెడ్యూలు.

వుదయగిరి సబు రిజిష్ట్రారులోచేరిన వుదయగిరి తాలూకా, వింజమూరు గ్రామంలో యూనియన్ అశెస్మెంటు నెం. 702 రు గల పూరియింటికి హద్దులు. తూర్పు కొత్రపాటి బీబ్బసాహెబుయిల్లు. పడమర బజారు, దక్షిణం కొత్రపాటి చిన్నబీబియిల్లు. ఉత్తరం రేవుమూరు; మెట్టుపల్లి యర్రకొండయ్య యింటికి పోవుదారి. యీహద్దులలోని 2 అంకణములు పూరియిల్లున్ను, యీయింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధములున్ను, యింటి అడుగు స్థలమున్ను, కాళీస్థలం, పైన్ను సామానులు లేకిలున్న యీయింటికి, ఉత్తరం యుండుచున్న కాళీస్థలం, కుని 2 అంకణములున్ను, పదరు యింటికి చుట్టూయుండు ప్రహరిగోడలున్ను, మామూలు దారి హక్కులున్ను, నీటి జలాదారుహక్కులున్ను, ఈ ఆస్తిని వాదిపేరటికి ప్రతివాది 2-8-43 న వ్రాయించి యిచ్చిన రు 50-0-0 లు నెల 1-8 రు 100-0-0 కి 0-8-4 లు లెఖను వడ్డీతో వ్రాయించియిచ్చిన రిజిష్టరు అనుమానం దస్తవేజు అసలు ఫాయిదాలకు లోబడి సర్కారుపాట రు 75-0-0 లు.

కావలి, 5-2-46. } సిద్ధాంతి వెంకటసుబ్బయ్యగారు, వాది ప్లీడరు.

పేరు మార్పు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా విడవలూరు గ్రామ నివాసి వేములపాటి రా మ మూ ర్తి కి 13-4-46 తేదినాటికి మైనారిటి వెళ్లుతుంది. అప్పటినుంది నై పేరుకు బదులు. అన్నివిషయాలలోను, వేములపాటి సత్యనారాయణమూర్తిగ వ్యవహరించబడును.

వేములపాటి రామమూర్తి,
విడవలూరు.

Bita Caffin Stops Fever & Head ache

బీటా - కాఫిన్
అన్ని తలనొప్పులకు,
జ్వరానికి
3 బిళ్లల పొట్లం 1 అణా.

Bita Lax A Sweet Chocolate Vegetable

చాక్‌లెట్ భేదిమాత్రలు
2 బిళ్లల పొట్లం 1 అణా.
వాడుకొను విధం పొట్లంలోపల వుండును.
అన్నిచోట్ల దొరకును.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, తిమ్మి, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
169 కాకర్లవారివీధి, నెల్లూరు.

8600 కేసులు నయమైనవి
టాన్సినాల్



గొంతు కండలకు (టాన్సిల్సు)
కత్తి కోతలేని మందు
40 రోజులకు రు 8. 20 రోజులకు రు 5.
టాన్సినాల్ అన్ని మందుషాపుల్లో అమ్ముతుంది.
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్పనాయకన్‌వీధి, జి.టి. మద్రాసు.

సుధాచంద్రిక.
"అన్ని రోగములను అమృతముగ తగ్గించును"
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

నెల్లూరు ప్రజలకు హెచ్చరిక
అయ్యలారా!
బలవర్ధకమును సమస్త వ్యాధిహరమును అగు మా ఆనంద సిద్ధయు, మా ప్రసిద్ధ సమస్తాయుర్వేదౌషధములను C. R. గోపాల్ బ్రదర్సు, ట్రంకు రోడ్డు నెల్లూరు. వారివద్ద విరివిగా అందరికిని అందుబాటులో నుండునట్లు ఏర్పాటుచేసితిమని సంతోషముగా హెచ్చరించడమైనది,
ఇట్లు, విధేయులు,
డాక్టర్
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
1-1-46 .... రాజమండ్రి

సవామేహ
సంజీవిమాత్రలు.
లోకలో శ్రేష్ఠమైనవి.
7 మోతాదులు రు. 1—0—0
పోస్టేజికి బిళ్లలంపండి.
అబ్బరాజు నరసింహము — తెనాలి.

సురభివారి మందులు
ఆయుర్వేద వైద్యంలో "సురభివారు" అనుభూతంగా సుప్రసిద్ధవైద్యులు. వీరిమందులు త్వరలో వెలువడును.
వివరాలు. —గొంపాటి ఆదెయ్య.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. లేనిచో ఆర్డరయిస్తే పంపనేచేసి యివ్వబడును.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

గోపాలరావు కథ

—:o:—

గోపాలరావు సమాధానం

రాష్ట్రీ పార్లమెంటరీబోర్డు నెల్లూరికి వచ్చినప్పుడు నేను వారితో మాట్లాడినదాన్నిగురించి "నా కమ్యూనిస్టు లాబూరీ బయటబడి, దాపుతప్పి, కన్ను లొట్టబోయి, బయటకు గెంటించుకొన్నారు కమ్యూనిస్టుమిత్ర ముత్తిరాజు గోపాలరావుగారు" అని 1-2-46 తేది జమీన్‌రైతులో వ్రాశారు. ఆనాడు ఈసద్భలరిగేటప్పుడు మనజిల్లావారు వందలకొలదివున్నారు. జరిగినదేమంటే నేను, కాంగ్రెసు ఎలెక్షనువిషయంలో, కాంగ్రెసును యెదిరించినవారు, బ్లాక్‌మార్కెట్టువార్లు వచ్చిచెప్పడం జాగాలేదని చెప్తూండగా రాష్ట్రీ కార్యదర్శి వెంకట్రావుగారి యెత్తిపొడుస్తూ కమ్యూనిస్టు మిత్రులు యీవచ్చినవారిలో వున్నారా. అని అడిగారు. దానికి నేను మహాత్మాజీకి, ప్రకాశంపంతులుగారికి, మీకు, నాకు వున్నారు, అదితప్పా అనిచెప్పితిని. వెంకట్రావుగారు "జైలులోవుండి, కమ్యూనిస్టు ఆఫీసునుండి డబ్బుతెప్పించుకున్నవారెవరైనా వున్నారా" అని అడిగిరి. నేను అందుకు "నాకు వారెవరు వుచితంగా డబ్బుయివ్వలేదు. విడుదలయ్యేటప్పుడు ఒక కమ్యూనిస్టుమిత్రునికి రూ 7 జైలులెక్కట్యూరా అప్పగా యిచ్చాను. అతను నా ఏడురూపాయలను నాకు వాపసుచేశారు. ఈవిషయం ఆనాడు తంజావూరుజైలులోవుండిన మాజిల్లావారి కందరికి తెలుసు యిచ్చట వారందరువున్నారు మీరేవిచారించవచ్చు. మీకు ఎవరైనా తప్పుచెప్పుతుంటే యికనైనా సవరణ చేసుకొండి" అని అన్నాను. అందుకు ప్రకాశంపంతులుగారు నాకొడుకు కమ్యూనిస్టుగావుండి నాకు డబ్బుపంపితే తప్పా అది తప్పుకాదు అని వారే అన్నారు.

నెల్లూరు. }
6-2-46. } ఇట్లు,
ముత్తిరాజు గోపాలరావు.

* * *

మా యభిప్రాయం.

ముత్తిరాజు గోపాలరావుగారితో మాకు వ్యక్తిద్వేషంలేదు. కాని కాంగ్రెసుకు, కమ్యూనిస్టుపార్టీకి ప్రత్యక్ష విరోధాలేర్పడటంవల్ల తాను కమ్యూనిస్టు పార్టీతో సహకరిస్తున్నాడని, టవున్ కాంగ్రెస్ అధ్యక్షులైనవారు యీవిధంగా వ్యవహరించటంవల్ల ప్రజలు అపోహపడడానికి కారణం, కాంగ్రెసువారికి పెద్ద దెబ్బని మా యభిప్రాయం.

మా వూహకు కారణాలు:— జైలులోనుండే యీ అపోహలున్నట్లు మొన్న రాష్ట్రీ పార్లమెంటరీబోర్డు సమావేశంలో రాష్ట్రీ కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారికి, గోపాలరావుగారికి జరిగిన సంభాషణలుగూడ చెప్తున్నవి. జైలునుండి వచ్చినతర్వాత కమ్యూనిస్టుపార్టీవారితో ఎక్కువ సంబంధాలుండడం, వాళ్లసభలలో పోక్యము కలిగించుకోవడం, 24-2-46 తేదిన ఆత్మకూరులో కమ్యూనిస్టు పార్టీవారి జిల్లా రైతు మహాసభలో ఆ సభను ప్రశంసిస్తూ, కాంగ్రెసుతో సంబంధముండే రైతుసభను విమర్శిస్తూ ఉపన్యసించడం, అంతట పూరుకోక కమ్యూనిస్టు రైతుసంఘంలో తాను సభ్యుడుగాచేరడం, మున్నగు కారణాలతో ఆయన్ను తరుచు విమర్శించడం కారణమౌతున్నది.

ఇప్పుడు మరొక విషయమవుప్పు మెదుల్కొంటున్నది. టవున్ కాంగ్రెసు అధ్యక్షులైన గోపాలరావు కమ్యూనిస్టు రైతుసంఘంలో సభ్యుడుగావుండడం, ఆ రైతు సంఘాధ్యక్షుడు దువ్వూరు బలరామిరెడ్డిగారు కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా శాసనసభకు పోటీచేయడం, యివి మరీ విమర్శలకు కారణమౌతున్నవి. ఇవి గోపాలరావుతో మేము ప్రత్యక్షంగా చర్చిస్తున్న విషయాలే.

ఈ విషయాలపైనున్న ధర్మ సందేహాలనుగూర్చి ప్రకాశంపంతులుగారు వచ్చినపుడుగూడా ప్రస్తావిస్తే తమకెవరు యీ విషయం తెలుపలేదనీ, తమకువ్రాస్తే నిర్ణయాలు తెలుపుతామని పంతులుగారన్నారు. సమకంలోవున్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శితో యివెందుకు తమకు తెలుపలేదనీగూడ పంతులుగారడిగారు.

ఈ అపోహలు, ధర్మసందేహాలు వ్యక్తిగతాలు కావనీ, పట్టిక్కు సంబంధించినవనీ, ఇవి జిల్లా కాంగ్రెసు కార్యదర్శికి తెలిసీగూడ, ఇవి తీర్చవలసిన అవసరముండీకూడ ఏందువల్లనో పరిష్కరించక మొహం తప్పిస్తున్నారనీ మావాదం.

ఇది ఎలెక్షనుసమయముగాన వ్యక్తిగత అభిప్రాయాల్తో ఒకర్నొకరు విమర్శించుకొంటూకూర్చుంటే మూడవ పార్టీ లాభపడుతుంది, కావున అట్టి అభిప్రాయభేదాలు తొలగించుకొని అందరు కలుసుకొని పనిచేయుటకుగాను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగారు ఈ ధర్మసందేహాలపై తాముగాని, తమకు తెలియనిచో రాష్ట్రీ కాంగ్రెసువారికివ్రాసి తెలుసుకొనిగాని తామొక ప్రకటన చేయవలసిందనీ, లేదా టవున్ కాంగ్రెస్ అధ్యక్షులైన గోపాలరావుగారు యీ యపోహల తొలగించుటకుగాను తాను కమ్యూనిస్టుపార్టీవారి రైతుసంఘ సభ్యత్వమునకు రాజీనామానిచ్చి కమ్యూనిస్టుపార్టీ రాజకీయ పోరజేసి ఖండిస్తూ, యీ డివిజనులో కమ్యూనిస్టు పార్టీవారు నిలబెట్టిన శాసనసభ్యుని ప్రతిపాదనను ఖండిస్తూ కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తూ ఒక ప్రకటనజేసి ప్రజలలోను, కాంగ్రెసు పక్షీయులలోను అపోహలను తొలగించవలెనని కోరుచున్నాము. ఎలెక్షను ప్రచారానికి పల్లెలకు వెళ్లినప్పుడు యిట్టి సమస్యలు ఎదుర్కొనవచ్చు అట్టివి మనం తీర్చవలసివుంటుంది గావున ముందుగానే మన జాగ్రత్తపడడం మంచిది.

ఆత్మకూరు కమ్యూనిస్టు రైతుసభలో గోపాలరావు ఉపన్యాసము

"ప్రజల కోర్కెల అర్థం చేసుకోకుండా ప్రజాపుద్యమాలపై దాడిపెట్టడం గోచనీయం. రైతుపుద్యమాన్ని చీల్చడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే మీ ఐక్యతాబలంతో వారి నెదిరించాలి. మిమ్ములను ఎప్పుడూ అష్టపెట్టజాలరు. రైతు సంఘాలు కాంగ్రెసుకు అనుబంధంగా వుండాలంటూ రంగాగారినాడు వెరితోలుచేస్తున్నారు. రంగాగారు మొదటినుండీ తన స్వార్థంకొరకు అనేకయెత్తులు వేశారు. దీనికి కొంతమంది కాంగ్రెసువాదులు తాళంవేస్తున్నారు. రంగాగారినాడు గాంధీగారికంటె ఎక్కువ సత్యాహింసల్లో నమ్మకమున్నవారిలా ప్రవర్తించ ప్రయత్నిస్తూ తంటాలుపడుచున్నారు. కరువు కాటకాల్లో వేలాదిప్రజలు ఆకలిలో మరణిస్తుంటే ధాన్యం అష్టపడాలి. విపరీతముగ ధరలు కావాలని, వారింటే ఈ స్వార్థపరులు ప్రచారికాన్ని కరువుకాలకాల్లో నుండి రక్షించాలని పనిచేస్తున్న సేవకులను దేశద్రోహులంటున్నారు. ఈ అరవుల మీరు లెక్కచేయక ఐక్యతతో ముందుకు సాగండి"

(పత్రికా ప్రచురణ నెం 118 లో)

ప్రకటన

—

కోవూరుతాలూకా కోవూరుగ్రామములో షెడ్యూలు ఆస్తులు లేటు సన్నపురెడ్డి రామచంద్రారెడ్డిగారు తన కోమట్లుపు శేషపూడి రమణమ్మకు పసుపు కుంకుమ క్రింద యిచ్చియుండినారు. ఆమె జీవితానంతరం ఆమె కుమార్తెయు మా కక్షిదారురాలగు కాటంరెడ్డి రంగారెడ్డిభార్య కోటమ్మకు చెందిన ఆమెతర్వాత లేటు సన్నపురెడ్డి రంగారెడ్డి కుమారుడు బలరామరెడ్డిగారి ఆధిపత్యముక్రింద వుంటున్నవి. అయితే మా కక్షిదారురాలు షెడ్యూలు ఆస్తులపై సన్నపురెడ్డి బలరామరెడ్డిగారు తనఆస్తిక్రింద అన్యాక్రాంతము చేయనుంటే తెలియవచ్చుచున్నదనియు, స్వాధీనము వగైరాలకు దావా చేయుచున్నాము. అందుచేత షెడ్యూలు ఆస్తులను ఎవరుగాని కొనుగోలు చేయకూడదనియు. సదరు ఆస్తియందు పై బలరామరెడ్డికి ఎట్టిహక్కులు లేవనియు అందరు తెలిసికునేది.

కోవూరు

కొండమాగాణి సర్వే	40-2A	య. 0-40
	42-1	1-44
	43-2	0-58
		య 2-42

చేవూరు వెంకటగోవిందరావు,
వకీలు.

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. 257/45 O. S. 759/40

నెల్లూరు పర్మనెంటుఫండు లిమిటెడ్ — వాది
2. యడవల్లి వెంకటసుబ్బయ్య — ప్రతివాది

యీనెంబరు ప్రతివాదులతాలూకు నెల్లూరుటవున్ కుమ్మరవీధిలోని మునిసిపల్‌డోరు నెం 124 వ పెంకుటిల్లు యిలుకు సంబంధించిన పూరియిల్లు కుమ్మర ఆములు ఖాళీస్థలములోన్నూ, సదరు యింటికి సంబంధించిన ఖాళీస్థలమున్నూ యావత్తు వాదిగారి పేరటికి 2 వ ప్రతివాది యితనితండ్రి యడవల్లినాగయ్య పెట్టివుండి- ఆయుమానంచాకికి పొందిన యీనెంబరు డిక్రీదాకికి నెల్లూరుజిల్లాకోర్టువద్ద యీలం వేయగలందులకుగాను 18-2-1946 తేది యీలంవాయిదా వేసివున్నారు. గనుక సదరుఆస్తి కొనదలచుకొన్నవారు సదరుయీలంలో పాటలు పెట్టుకొనవచ్చును.

చిపుకుల కృష్ణస్వామి, వాదివకీలు.

మాగాణిభూమి విక్రయానికి

నెల్లూరు నవాబుపేటలో య 1-38 సెంట్లు.
రోడ్డుప్రక్కన, నీళ్లకు, యిండ్లకట్టుటకు
చాలా సౌకర్యము.
మహమ్మద్ ఖాదర్‌సాహెబ్,
రిటైర్డు సబ్‌అసిస్టెంటు సర్జన్
బ్రాంచిరోడ్డు, రంగనాయకులపేట, నెల్లూరు.

Famous Hindi Pictures

★

ఫేమస్‌ఫిలిమ్సు సర్క్యూటువారి
హిందీచిత్రాల విడుదల

1. మేఘదూత ★
సాహుమోడక్
లీలాదేశాయి

★ చామియా. 2
బేగం ప్యారా
ప్రతిమాదాస్
దీక్షిత్. యింకా

3. నలదమయంతి ★
శోభనసమర్థ్
పృథ్వీరాజ్
త్రిలోక కపూర్
జిల్లా......

★ తారామతి. 4
శోభన సమర్థ్ (లేక హరిశ్చంద్ర)
వసంత తంగడే
అనంత మరాఠీ

5. పల్లెటూరి పిల్ల ★
(లేక విలేజిగర్ల్) సూర్జహాన్
దుర్గాఖోటే
నజీర్
అనంతమరాఠే
జగదీష్ షేఠే

★ ఛాయా. 6
మనోరమ
సతీష్
జహూర్ రాజా

అన్నీ పైసందిన మెదురయ్యే సంఘటనల పరిష్కారాలే—
యీ ప్ర ద ర్శ నా లు.

For Particulars & Tepitorial Rights :

FAMOUS FILMS CIRCUIT,
H. O. NELLORE (S. I)

Branches at: BEZWADA GUNTAKAL MADRAS

Edited, Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street Nellore.